రిపోర్టర్లు కావలెను

అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన

ప్రజా టెలివిజన్

యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622

ప్రజా TV
PRAJA TELEVISION
The People's Favour

మా యూట్యూబ్ చానల్‌ను
సపోర్ట్ చేయండి
8309979541

ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్



Bhavani Publication Trust
https://prajatheerpudaily.com
APTEL/2001/5268


# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక


సంపుటి : 24 | సంచిక : 340 | హైదరాబాద్ | గురువారం 21 నవంబర్ 2024 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR


## మహారాష్ట్రలో పోలింగ్ బూత్ ధ్వంసం..



3

## ప్రపంచ యుద్ధం దిశగా?



3

## ఢిల్లీ గ్యాంగ్‌స్టర్లకు అడ్డాగా మారింది.. కేంద్ర హోంమంత్రిపై ఢిల్లీ సీఎం ఫైర్



# లెక్క తేలుద్దాం

## కేసీఆర్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సవాల్

కొండపోచమ్మ సాగర్‌లో భూములు గుంజుకున్న చరిత్ర మీది

కొడంగల్‌లో భూసేకరణ చేస్తే కడుపుమంట దేనికి?

అభివృద్ధి కోసం ఎవరైనా భూమి కోల్పోవాల్సిందే..

మూడు రెట్ల పరిహారం ఇచ్చేందుకు నిర్ణయించాం: వేములవాడ ప్రజాపాలన విజయోత్సవ సభలో సీఎం

రెండుసార్లు పార్లమెంట్‌కు పంపినా 'బండి' రూపాయి తేలేదంటూ వ్యాఖ్య

రూ.679 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

'మీరెన్ని కుట్రలు చేసినా.. కుతంత్రాలు పన్నినా.. పదేండ్లలో మీరు చేసిన అభివృద్ధికి.. పది నెలల కాలంలో మేము చేసిన అభివృద్ధికి పూర్తి లెక్కలు ఉన్నాయి. వాటన్నింటిపైనా చర్చ పెడదాం. ధైర్యం ఉంటే ఒక్కసారి అసెంబ్లీకి రా.. సామీ' అంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు సవాల్ విసిరారు. ప్రజాపాలన విజయోత్సవ యాత్రలో భాగంగా రాజన్నసిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ కేంద్రంలో బుధవారం రూ.679 కోట్లతో అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం అక్కడే రాజన్న ఆలయ చెరువు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు. ఆనాడు పాదయాత్రలో భాగంగా వేములవాడ రాజన్నను దర్శించుకుని మాట ఇచ్చానని, ఇందిరమ్మ రాజ్యంలో ఇప్పుడీ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుంటున్నామని తెలిపారు. గత సర్కారు పడావు పెట్టిన ప్రాజెక్టులన్నీ పూర్తి చేసుకుంటూ వస్తున్నామని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమీక్ష



చేస్తున్నారన్నారు. నియోజక వర్గంలోని కలికోట సూరమ్మ ప్రాజెక్టును పూర్తి చేసి లక్ష ఎకరాలకు సాగు నీరు అందిస్తామని చెప్పారు. పదేండ్లలో రూ.20లక్షల కోట్లు ఖర్చు చేసిన కేసీఆర్.. రూ.100 కోట్లతో వేములవాడ ఆలయ అభివృద్ధి ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. వరి వేసుకుంటే ఉరే అని చెప్పిన చరిత్ర కేసీఆర్‌దని, ఇప్పుడు అదే వరి ధాన్యం 66 లక్షల ఎకరాల్లో కోటీ 53లక్షల మెట్రిక్ టన్నులు పండిందని వివరించారు.

### కేటీఆర్ ఊచలు లెక్కపెట్టక తప్పదు

'భూ బదలాయింపులపై హరీశ్‌రావు లెక్క చెప్పాలి. అన్ని లెక్కలూ తీయిస్తున్నాం. కొండపోచమ్మ నుంచి కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు కాల్వ ద్వారా నేరుగా నీళ్లు వెళుతున్నాయి. ప్రజలు అధికారం ఇస్తే ఇదేనా మీరు చేసింది? డ్రగ్స్ తీసుకున్న వారు ఇంట్లో దొరికితే కేసు

- మిగతా 2వ పేజీలో




## మహారాష్ట్ర, జార్ఖండ్‌లో బీజేపీకే ఓటర్ల మొగ్గు..

### ఎగ్జిట్ పోల్స్ అంచనాలివే..!

(ప్రజాతీర్పు ప్రతినిధి, మహారాష్ట్ర, జార్ఖండ్)

మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ కూటమికే ఓటర్లు మొగ్గుచూపారు. రెండు రాష్ట్రాల్లోనూ బీజేపీ కూటమికే ఓటర్లు పట్టం కట్టారని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. మహారాష్ట్రలో మొత్తం 288 అసెంబ్లీ స్థానాలకు గానూ 145 మ్యాజిక్ ఫిగర్ దక్కిన పార్టీకి అధికారం దక్కనుంది. అయితే 182 స్థానాలతో బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమి అతి పెద్ద పార్టీగా అవతరించనుందని తెలిపింది. శివసేన(ఏక్‌నాథ్‌షిండే) పార్టీ 42-61 స్థానాలు, ఎన్సీపీ అజిత్ పవార్ 14-25 స్థానాలు సాధించే అవకాశం ఉంది. ఇక కాంగ్రెస్ పార్టీ 24-44 స్థానాలు, శివసేన (యూబీటీ) 21-36 స్థానాలు, ఎన్సీపీ (శరద్ పవార్) 28-41 స్థానాల్లో విజయం సాధించే అవకాశం ఉందని పీపుల్స్ పల్స్ ఎగ్జిట్ పోల్ సర్వే అంచనా వేసింది. పీపుల్స్ పల్స్ అంచనా ప్రకారం.. బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమి 182 స్థానాలు, కాంగ్రెస్ నేతృత్వంలోని మహా వికాస్ అఘాడీ కూటమి 97 స్థానాలు, ఇతరులు 9 స్థానాలు దక్కించుకుంటారు. రిపబ్లిక్ పీమార్క్ ఎగ్జిట్ పోల్ ప్రకారం.. బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమి 137-157 స్థానాలు, కాంగ్రెస్ నేతృత్వంలోని మహా వికాస్ అఘాడీ కూటమి

- మిగతా 2వ పేజీలో

## 46.6 కోట్ల ఏండ్ల క్రితం భూమి చుట్టూ వలయాలు!



(ప్రజాతీర్పు ప్రతినిది, న్యూఢిల్లీ)

సౌర కుటుంబంలో శని గ్రహం చుట్టూ వలయాలు ఉన్నట్టుగానే 46.6 కోట్ల సంవత్సరాల క్రితం భూమి చుట్టూ కూడా ఇలాంటి వలయాలు ఉండి ఉండొచ్చని తాజా అధ్యయనం ఒకటి వెల్లడించింది. ఆర్డోవిసియన్ కాలంలో ఈ వలయాలు ఉనికిలో ఉండొచ్చని 'ఎర్త్ అండ్ ప్లానెటరీ సైన్స్ లెటర్స్' జర్నల్‌లో ప్రచురితమైన అధ్యయనం పేర్కొంది. ఆ వలయాలే ఆ తర్వాత ఉల్కాపాతంగా మారి మాయమై ఉండొచ్చని అంచనా వేసింది. భూమిపై జరిగిన ఉల్కల దాడి తర్వాత టెక్టోనిక్ ప్లేట్లలో జరిగిన గణనీయమైన మార్పును అధ్యయనకారులు గుర్తించారు. ఉల్కలు ఢీకొట్టడం ద్వారా ప్రభావితమైన దాదాపు రెండు డజన్ల బిలాలను అధ్యయనం చేసిన అనంతరం అధ్యయనకారులు ఈ అంచనాకొచ్చారు. ఇవన్నీ భూమధ్య రేఖకు 360 డిగ్రీల లోపలే ఉండడం గమనార్హం.

# కేసీఆర్ కలుపు మొక్క కాదు కల్పవృక్షం : హరీశ్‌రావు

(ప్రజాతీర్పు ప్రతినిధి మహబూబ్‌నగర్ )

వరంగల్ మీటింగ్‌లో తిట్ల పురాణం తప్ప ప్రజలకు, మహిళలకు పనికొచ్చే ఒక మాట కూడా సీఎం రేవంత్ రెడ్డి చెప్పలేదని మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ కలుపు మొక్క కాదు కల్పవృక్షం అని స్పష్టం చేశారు. కురుమూర్తి దైవదర్శనం అనంతరం మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులను తొక్కు కుంటూ అడ్డదారుల ముఖ్యమంత్రి అయ్యావు. గెలిచిన తర్వాత పేదలను రైతులను తొక్కుకుంటూ అధికారం అనుభవిస్తున్నావు. రేవంత్ రెడ్డి మాటల్లో శబ్దం ఎక్కువ విషయం తక్కువ. రేవంత్ రెడ్డి నిన్న వరంగల్ ప్రసంగంలో 50 సార్లు కేసీఆర్ పేరు జపం చేశాడు. ప్రజలు కేసీఆర్‌ను గుర్తు చేసుకుంటున్నారు. ఓటమి భయం మొదలై కేసీఆర్‌పై ఇష్టానుసారంగా మాట్లాడు తున్నారని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కేసీఆర్‌కు రేవంత్ రెడ్డికి నక్కకు నాగలోకానికి ఉన్న వ్యత్యాసం ఉంది. ఈ రాష్ట్రానికి నువ్వు ముఖ్యమంత్రి అయ్యావు అంటే అది కేసీఆర్ పెట్టిన భిక్షనే. కేసీఆర్ ఆదేశిస్తే మూడుసార్లు రాజీనామా చేశాను.



పంద్రాగస్టు లోపల పూర్తి రుణమాఫీ నువ్వు చేసుంటే రైతుల కోసం నేను రాజీనామా చేసేవాడిని. నిన్న వరంగల్ సభలో ఏదైనా ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తారేమో అని ఆశపడ్డాను. పూర్తి రుణమాఫీ చేస్తానని చెప్తాడేమో అనుకున్నాము కానీ చెప్పలేదని హరీశ్‌రావు పేర్కొన్నారు. మహబూబ్ నగర్ బిడ్డనని చెప్పుకుంటూ మహబూబ్ నగర్ పేరును చెడగొడుతున్నాడు రేవంత్ రెడ్డి. మాటతప్పి పాలమూరు పేరు చెడగొడుతున్నాడు రేవంత్ రెడ్డి. రేవంత్ రెడ్డి అబద్ధాల నోటికి మొక్కాలి. అబద్ధాలు ఆడడమే రేవంత్ రెడ్డి డిఎన్ఏ. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎవరు ఏమీ కోల్పోలేదు అని రేవంత్ రెడ్డి అంటున్నాడు. రైతుబంధు, కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, బతుకమ్మ చీరలు, దళిత బంధును ప్రజలు కోల్పోయారని హరీశ్‌రావు గుర్తు చేశారు.

## బొంకుల బాబు అని ఎందుకు అనొద్దు.. సీఎం చంద్రబాబుపై వైఎస్ జగన్ ఎద్దేవా



(ప్రజాతీర్పు ప్రతినిధి, అమరావతి )

ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడిపై మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మండిపడ్డారు. అబద్ధాలనే నిజాలుగా నమ్మించే యత్నానికి తెరలేపారని విమర్శించారు. తాడేపల్లి వైసీపీ కేంద్ర కార్యాలయంలో జగన్ మీడియాతో మాట్లాడుతూ.. అప్పులపై తప్పుడు ప్రచారం చేయడం ధర్మమేనా అని ప్రశ్నించారు. 2019లో చంద్రబాబు దిగిపోయేనాటికి 2.57 లక్షల కోట్ల అప్పులు ఉన్నాయని వైఎస్ జగన్ తెలిపారు. 2019 నాటికి ప్రభుత్వం గ్యారంటీగా ఉన్న అప్పులు 55వేల కోట్లు అని పేర్కొన్నారు. మొత్తం

- మిగతా 2వ పేజీలో



## మహారాష్ట్ర, జార్ఖండ్‌లో బీజేపీకే ఓటర్ల మొగ్గు..

(మొదటి పేజీ తరువాయి)

126-146 స్థానాలు, ఇతరులు 2-8 స్థానాలు దక్కించుకుంటారు.

ఏబీపీ మ్యాట్రిజ్ ఎగ్జిట్ పోల్ ప్రకారం.. బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమి 150-170 స్థానాలు, కాంగ్రెస్ నేతృత్వంలోని మహా వికాస్ అఘాడీ కూటమి 110-130 స్థానాలు, ఇతరులు 8-10 స్థానాలు దక్కించుకుంటారు.

సీఎన్ఎన్ ఎగ్జిట్ పోల్స్ ప్రకారం.. బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమి 154 స్థానాలు, కాంగ్రెస్ నేతృత్వంలోని మహా వికాస్ అఘాడీ కూటమి 128 స్థానాలు, ఇతరులు 6 స్థానాలు దక్కించుకుంటారు.

చాణక్య సర్వే ప్రకారం.. బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమి 152-160 స్థానాలు, కాంగ్రెస్ నేతృత్వంలోని మహా వికాస్ అఘాడీ కూటమి 130-138 స్థానాలు, ఇతరులు 6-8 స్థానాలు దక్కించుకుంటారు.

లోక్షాహి మరాఠి %-% రుద్ర సర్వే ప్రకారం.. బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమి 128-142 స్థానాలు, కాంగ్రెస్ నేతృత్వంలోని మహా వికాస్ అఘాడీ కూటమి 125-140 స్థానాలు, ఇతరులు 18-23 స్థానాలు దక్కించుకుంటారు.

జార?ండ్‌లో..

పీపుల్స్ పల్స్ అంచనా ప్రకారం.. జార?ండ్‌లోని మొత్తం 81 అసెంబ్లీ స్థానాలకు గానూ.. బీజేపీ నేతృత్వంలోని ఎన్డేయే కూటమి 46-58 స్థానాలు, కాంగ్రెస్ నేతృత్వంలోని జేఎంఎం కూటమికి 24-34 స్థానాలు, ఇతరులు 6-10 స్థానాలు దక్కించుకుంటారు.

ఏబీపీ మ్యాట్రిజ్ అంచనా ప్రకారం.. బీజేపీ నేతృత్వంలోని ఎన్డేయే కూటమి 42-47 స్థానాలు, కాంగ్రెస్ నేతృత్వంలోని జేఎంఎం కూటమికి 25-30 స్థానాలు, ఇతరులు 1-14 స్థానాలు దక్కించుకుంటారు.

యాక్సిస్ మై ఇండియా అంచనా ప్రకారం.. జార?ండ్‌లోని మొత్తం 81 అసెంబ్లీ స్థానాలకు గానూ.. బీజేపీ నేతృత్వంలోని ఎన్డేయే కూటమి 25 స్థానాలు, కాంగ్రెస్ నేతృత్వంలోని జేఎంఎం కూటమికి 53 స్థానాలు, ఇతరులు 3 స్థానాలు దక్కించుకుంటారు.

టైమ్స్ నౌ అంచనా ప్రకారం.. జార?ండ్‌లోని మొత్తం 81 అసెంబ్లీ స్థానాలకు గానూ.. బీజేపీ నేతృత్వంలోని ఎన్డేయే కూటమి 40-44 స్థానాలు, కాంగ్రెస్ నేతృత్వంలోని జేఎంఎం కూటమికి 30-40 స్థానాలు, ఇతరులు 1 స్థానాలు దక్కించుకుంటారు.



## జైళ్లలో రద్దీని తగ్గించేందుకు ఎలక్ట్రానిక్ ట్రాకింగ్

దేశవ్యాప్తంగా జైళ్లలో ఖైదీల సంఖ్య గణనీయంగా పెరిగింది. అన్ని జైళ్లలో సామర్థ్యానికి మించి ఖైదీల ఆక్యుపెన్సీ నమోదవుతున్నది. ఎలక్ట్రానిక్ ట్రాకర్స్ టెక్నాలజీని వాడటంతో ఖైదీల సంఖ్యను తగ్గించవచ్చని, తద్వారా జైళ్లలో ఖైదీల రద్దీని తగ్గించొచ్చని 'సుప్రీంకోర్ట్ సెంటర్ ఫర్ రిసెర్చ్ అండ్ ప్లానింగ్' నివేదిక వెల్లడించింది. చిన్న చిన్న నేరాలకు పాల్పడిన వారికి ఎలక్ట్రానిక్ ట్రాకర్స్‌ను అమర్చి జైలు సెలవులు మంజూరు చేయవచ్చని సూచించింది. ఎలక్ట్రానిక్ పరికరాలతో ఖైదీలను ట్రాకింగ్ చేసే విధానాన్ని మొదటిసారిగా ఒడిశా రాష్ట్రం ప్రతిపాదించింది. అధికారిక గణాంకాల ప్రకారం 31 డిసెంబర్ 2022 నాటికి దేశంలోని అన్ని జైళ్లలో 5,73,220 మంది ఖైదీలు ఉన్నారు. ఇది మొత్తం జైళ్ల సామర్థ్యంలో 131.4 శాతం.




## ఇద్దరినీ అరెస్టు చేయాల్సిందే.. వైఎస్ షర్మిల డిమాండ్

ఆంధ్రప్రదేశ్‌లో జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో చోటు చేసుకున్న పలు ఘటనలపై కూటమి ప్రభుత్వం కొరడా ఝుళిపిస్తోంది. సోషల్ మీడియాలో గత ఐదేళ్లుగా పోస్టులతో రెచ్చిపోయిన ప్రతీ ఒక్కరినీ టార్గెట్ చేస్తోంది. అయితే ఇందులో కొందరిని మాత్రం చూసీ చూడనట్లుగా వదిలేస్తోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. వైసీపీ సోషల్ మీడియా ఇన్ చార్జ్ సజ్జల భార్గవ్ రెడ్డి లాంటి వారిపై చర్యలు లేవని విమర్శలు వస్తున్నాయి. దీనిపై ఆంధ్రప్రదేశ్ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల స్పందించారు. తన తల్లి విజయమ్మ, సోదరి సునీతపై సోషల్ మీడియాలో పోస్టులు పెట్టించిన వ్యవహారంలో కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పాత్ర ఉందని పోలీసులు నిర్ధారణకు వచ్చినా ఇప్పటివరకూ వారిని ఎందుకు అరెస్టు చేయడం లేదని షర్మిల ప్రశ్నించారు. వైసీపీ సైకో వర్రా రవీందర్ రెడ్డితో తమపై పోస్టులు పెట్టించిన అవినాష్ రెడ్డిని అరెస్టు చేసి విచారించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ అనుచిత పోస్టులకు కారణమైన సజ్జల భార్గవ్ రెడ్డిని కూడా అరెస్టు చేయాలన్నారు. సోషల్ మీడియాలో పోస్టుల వ్యవహారంలో కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఇప్పటికే వైఎస్ షర్మిల స్వాగతించారు. గతంలో తమపై పోస్టులు పెట్టిన వారందరినీ శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# ఇది ఏ జూదగాని ఇంటి కథ కాదు..! హిమాచల్ ప్రభుత్వ తీరుపై కేటీఆర్ ట్వీట్

గ్యారెంటీల పేరుతో గద్దెనెక్కి రాష్ట్రాన్ని దివాలా తీయించిన హిమాచల్ ప్రదేశ్ కాంగ్రెస్ సర్కారుకు మరో భంగపాటు ఎదురైన సంగతి తెలిసిందే. ఓ విద్యుత్తు సంస్థకు చెల్లించాల్సిన రూ.150 కోట్లను రికవరీ చేసేందుకు ఢిల్లీలోని హిమాచల్ భవన్ జప్తుకు హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. ఈ భవనాన్ని వేలం వేసి బకాయిలు తీర్చేసుకోవాలని సదరు కంపెనీకి సూచించిన విషయం విదితమే. ఈ వ్యవహారంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. గద్దెనెక్కడం కోసం అడ్డగోలుగా గ్యారెంటీలు ఇవ్వడం కాంగ్రెస్ పార్టీకి పరిపాటిగా మారిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. చేతికందినన్ని అప్పులు చేయడం.. ఆఖరికి ఉన్న ఆస్తులు జప్తు చేయించుకునే పరిస్థితికి రావడం దారుణమన్నారు. ఇది ఏ జూదగాని ఇంటి కథ కాదు.. సాక్షాత్తు హిమాచల్ ప్రదేశ్ కాంగ్రెస్ ప్రభుత్వ తీరు అని కేటీఆర్ పేర్కొన్నారు.గ్యారెంటీలు అమలు చేయలేక, గంజాయి కూడా అమ్మకునే పరిస్థితి మొన్న! మీరు చెల్లించాల్సిన అప్పు తేల్చకపోతే, ఢిల్లీలో మీ హిమాచల్ భవన్‌ను జప్తు చేస్తాం అని హైకోర్టు నేడు తీర్పునిచ్చింది. ఎంత సిగ్గుచేటు? అని కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలను నడపడానికి బదులుగా సర్కస్‌లను నడుపుతుందన్నారు. మరి తెలంగాణలో మీరు ఆరు గ్యారెంటీలను అమలు చేయడానికి మీరు ఏం విక్రయిస్తారని రాహుల్ గాంధీని కేటీఆర్ ప్రశ్నించారు.



# బొంకుల బాబు అని ఎందుకు అనొద్దు.. ఏపీ సీఎం చంద్రబాబుపై వైఎస్ జగన్ ఎద్దేవా

(మొదటి పేజీ తరువాయి)

కలిపి 3.13లక్షల కోట్లు అని చెప్పారు. అదే తాము దిగిపోయే నాటికి 4.91లక్షల కోట్ల అప్పులు ఉన్నాయని అన్నారు. ప్రభుత్వ గ్యారంటీ అప్పులు 1.54 లక్షల కోట్లు అని.. మొత్తం కలిపి 6.46 లక్షల కోట్లు అని చెప్పారు. 2023-24 కాగర్ రిపోర్టు కూడా 6.46 లక్షల కోట్లు అని చెప్పిందన్నారు. కానీ 12 లక్షల కోట్లు అని ఒకసారి, 14 లక్షల కోట్లు అని మరోసారి అబద్దాలు చెబుతున్నారని మండిపడ్డారు. తప్పుడు ప్రచారం చేయడం ధర్మమేనా అని ప్రశ్నించారు.తప్పుడు ప్రచారాన్ని చంద్రబాబు వ్యవస్థీకృతం చేశారని అన్నారు. బడ్జెట్‌లో చెప్పిన లెక్కలకు, బయట చెప్పే లెక్కలకు తేడా ఎందుకు వస్తుందని జగన్ ప్రశ్నించారు. మీ బడ్జెట్ లెక్కలను మీరే ఎందుకు మార్చి చెబుతున్నారని నిలదీశారు. సూపర్ సిక్స్ హామీలపై ప్రజలు నిలదీస్తున్నారనే చంద్రబాబు బొంకుతున్నారని విమర్శించారు. మీ లెక్కలను మీరే ఒప్పుకోకపోతే బడ్జెట్ ఎందుకు పెట్టినట్లు అని ప్రశ్నించారు. బడ్జెట్‌లో ఒకటి పెట్టి బయట మరొకటి ఎందుకు చెబుతున్నారని అన్నారు. బొంకుల బాబు అని చంద్రబాబును ఎందుకు అనకూడదని ప్రశ్నించారు. 42.183 వేల కోట్ల బకాయిలు 2019లో బాబు మాకు గిఫ్ట్ ఇచ్చి వెళ్లారని అన్నారు. ఐదేళ్ల బాబు హయాంలో %ఖీ=దీవీ% పరిధి దాటి 28 వేల 457 కోట్ల అప్పు చేశారని చెప్పారు. మా హయాంలో %ఖీ=దీవీ% పరిధి దాటి 16 వందల 47 కోట్లు మాత్రమే అప్పు చేశామని అన్నారు. ఎవరి హయాంలో అప్పులు ఎక్కువయ్యాయో లెక్కలే చెబుతున్నాయని తెలిపారు. ఎవరు ఆర్థిక



విధ్వంసకారులో ఈ లెక్కలే సాక్ష్యమని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు చేసే అప్పులు ప్రభుత్వ ఖాతాల్లోకి రావని జగన్ స్పష్టం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల అప్పులు కలుపుకున్నా మా హయాంలోనే తక్కువ అప్పులు అయ్యాయని అన్నారు. అందరూ కలిసి అబద్ధాలకు రెక్కలు కడుతున్నారని పేర్కొన్నారు. మీ లెక్కలను మీరే ఒప్పుకోకపోతే బడ్జెట్ ఎందుకు పెట్టినట్లు అని నిలదీశారు. రాష్ట్ర వృద్ధి రేటు వైసీపీ హయాంలో 10.6 శాతానికి పడిపోయిందని.. వారి హయాంలో 13.5శాతం ఉందని చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. తమ హయాంలో కోవిడ్ మహమ్మారి పీడించిందని గుర్తుచేశారు. దేశ వృవద్ధి రేటు కూడా 9.28 శాతానికి తగ్గిపోలేదా అని ప్రశ్నించారు. ఈ విషయం మీకు తెలియదా అని నిలదీశారు. పారిశ్రామిక వృద్ధి రేటు మా హయాంలో 12.61 శాతానికి పెరిగిందని తెలిపారు. చంద్రబాబు హయాంలో 11.92 శాతమే పారిశ్రామిక వృద్ధి ఉందని అన్నారు.

## అక్రమ కూల్చివేతలపై నష్టపరిహారం కోరవచ్చు



సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం పటేల్‌గూడలోని పట్టా భూముల్లో చట్టప్రకారం నిర్మించిన ఇండ్లను హైడ్రా అక్రమంగా కూల్చివేస్తే బాధితులు సంబంధిత అధికారుల నుంచి నష్టపరిహారాన్ని కోరవచ్చని హైకోర్టు స్పష్టం చేసింది. పటేల్‌గూడలో సర్వే నంబర్ 6లోని ప్రైవేట్ భూమితోపాటు సర్వే నంబర్ 12లోని ప్రభుత్వ భూమిని సర్వే చేసి హద్దులు తేల్చాలని సర్వే శాఖ అసిస్టెంట్ డైరెక్టర్‌ను ఆదేశించింది. ఆ సర్వే పూర్తయ్యే వరకు అక్కడ యథాతథస్థితిని కొనసాగించాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. సర్వే నంబర్ 12లోని ప్రభుత్వ భూమిలో ఇప్పటికే ఎవరైనా నివసిస్తున్నట్టయితే క్రమబద్ధీకరణ కోసం ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోవచ్చని, ఆ దరఖాస్తులపై అధికారులు చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని పేర్కొన్నది. పటేల్‌గూడలోని తమ ఇండ్లను హైడ్రా అధికారులు చట్టవిరుద్ధంగా కూల్చేస్తున్నారంటూ హైకోర్టులో దాఖలైన 22 పిటిషన్లపై జస్టిస్ సీవీ భాసర్‌రెడ్డి బుధవారం విచారణ జరిపారు. ఆ గ్రామంలోని సర్వే నంబర్ 6లో పట్టా భూములను కొనుగోలు చేశాక ఇండ్ల నిర్మాణాల కోసం పిటిషనర్లు ల్యాండ్ కన్వర్షన్ చేయించుకున్నారని, అన్ని అనుమతులు పొందాకే ఇండ్లను నిర్మించుకున్నారని వారి తరఫు న్యాయవాదులు వివరించారు. ప్రభుత్వం తరఫు న్యాయవాది వాదన వినిపిస్తూ.. పిటిషనర్ల ఇండ్లు సర్వే నంబర్ 12లోని ప్రభుత్వ భూమి లో ఉన్నాయని తెలిపారు. ఆ భూమిని మం డల సర్వేయర్ సర్వే చేశాక పిటిషనర్లకు నోటీసులు ఇచ్చామని, ఆ తర్వాతే కూల్చివేతలు చేపట్టామని చెప్పారు. హైకోర్టు స్పందిస్తూ.. తాము కొనుగోలు చేసిన భూమికి సంబంధించిన సేల్ డీడ్‌లు ఉన్నాయని, నాలాతోపాటు ఇతర అనుమతులన్నీ పొందాకే ఇండ్లు నిర్మించుకున్నామని పిటిషనర్లు చెప్తున్నారని గుర్తుచేసింది. ఆ రెండు సర్వే నంబర్లలో సర్వే చేసి, హద్దులు నిర్ణయించాలని ఆదేశించింది.

# అమెరికాలో బాంబ్ సైక్లోన్ బీభత్సం

వాయువ్య అమెరికాలో మంగళవారం రాత్రి బాంబు సైక్లోన్ బీభత్సం సృష్టించింది. బలమైన గాలులు వీచడంతోపాటు భారీ వర్షాలు కురిశాయి. దీంతో విద్యుత్తు సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. చెట్లు నేల కూలడంతో ఇండ్లు దెబ్బతిన్నాయి. వాషింగ్టన్‌లోని లిన్‌వుడ్‌లో ఓ పెద్ద చెట్టు కూలిపోవడంతో ఓ మహిళ ప్రాణాలు కోల్పోయారు. శుక్రవారం వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. అత్యంత వేగంగా తీవ్రరూపం దాల్చిన ఈ భారీ తుపానును బాంబు తుఫాను అని పేర్కొంది. శాన్‌ఫ్రాన్సిస్కో బే ఏరియా, ఉత్తర కోస్తా, శాక్రమెంటో వ్యాలీలలో 20 సెంటీమీటర్ల వర్షం కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. శుక్రవారం వరకు నైరుతి ఒరెగావ్‌లోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు, వరదలు రావచ్చునని సూచించింది. వాషింగ్టన్ స్టేట్‌లో బుధవారం ఉదయం 6 లక్షలకుపైగా ఇండ్లకు విద్యుత్తు సరఫరా లేదని వార్తలు వచ్చాయి.



# లెక్క తేలుద్దాం

(మొదటి పేజీ తరువాయి)

పెట్టకూడదా? బావ మరిది తాగి తందనాలు ఆడితే.. కేటీఆర్ ఎలా సమర్థిస్తారు? విదేశీ మద్యంతో దొరికితే కేసు పెట్టకూడదా? చట్టం అందరికీ సమానమే కేటీఆర్' అని అన్నారు. పరిశ్రమలు వస్తే ఆ ప్రాంత పిల్లలకు ఉద్యోగాలు వస్తాయని భూ సేకరణ చేస్తున్నామని, అందుకు అధికారులు వస్తే దాడి చేస్తారా? అంటూ ప్రశ్నించారు. 'నా నియోజక వర్గంపై కేసీఆర్‌కు ఎందుకంత కక్ష? నేనేమీ లక్ష ఎకరాలు సేకరించ లేదు. సేకరిస్తానన్నది నాలుగు గ్రామాల్లో 1100 ఎక రాలు మాత్రమే' అని చెప్పారు. 'నీ ఉరుకులాటలు గమనిస్తూనే ఉన్నా.. ఎంత దూరం ఉరుకుతారో నేనూ చూస్తా. భూ సేకరణపై కుట్ర చేసినందుకు కేటీ ఆర్ ఊచలు లెక్కపెడతారు' అని హెచ్చరించారు. రంగనాయకసాగర్ వద్ద హరీశ్‌రావు ఫామ్‌హౌస్ కట్టుకున్నారని, భూ సేకరణ కోసం తీసుకున్న భూమిని హరీశ్‌రావు పేరు మీదకు రాయించుకున్నది నిజం కాదా? అని ప్రశ్నించారు.

### పార్లమెంటుకు పంపినా రూపాయీ తేలేని 'బండి'

'పొన్నం ప్రభాకర్‌ను ఎంపీగా గెలిపిస్తే తెలంగాణ రాష్ట్రం సాధించారు. కరీంనగర్‌లో బీజేపీ ఎంపీని గెలిపిస్తే జిల్లాకు ఏం ఒరిగింది. రెండుసార్లు పార్లమెంట్‌కు ఇక్కడి నుంచి బండి సంజరుని పంపిస్తే రూపాయి పని కూడా చేయలేదు' అని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. కనీసం పార్లమెంట్‌లోనైనా ప్రశ్నించారా? ఈ ప్రాంత అభివృద్ధికి చిల్లి గవ్వనైనా తెచ్చారా..? అంటూ ప్రశ్నించారు. అంతకు ముందు మూడుసార్లు బీఆర్ఎస్ ఎంపీలను గెలిపిస్తే వాళ్లు కూడా కరీంనగర్‌కు చేసిందేమీ లేదని అన్నారు. దేశానికి ప్రధానిని అందించిన గడ్డ కరీంనగర్ అని, పరిపాలన ఎలా ఉంటుందో నర్సింహారావు చూపించారని అన్నారు.

### త్వరలోనే మిగతా రుణాలు మాఫీ :వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల

రూ.30 వేల కోట్ల రైతు రుణాలకుగాను రూ.18 వేల కోట్లు మాఫీ చేశామని, మిగిలిన రూ.12 వేల కోట్ల రుణాలు త్వరలోనే మాఫీ చేస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు తెలిపారు. గతంలో 20 శాతమే సాగైన సన్నరకం వడ్లు రూ. 500 బోనస్ ప్రకటనతో ఇప్పుడు 60 శాతం సాగయ్యాయని తెలిపారు. రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. రాబోయే నాలుగేండ్లలో రూ.లక్ష కోట్లతో నాలుగు లక్షల ఇండ్లు నిర్మించడమే తమ ప్రభుత్వ లక్ష్యం అని చెప్పారు. ఇక్కడి మధ్య మానేర్‌లో నిర్వాసితులకు 4696 ఇండ్లకు రూ.250 కోట్లు మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో '2024 రోల్ మోడల్ రెవెన్యూ చట్టం' తీసుకురాబోతు న్నామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్య నారాయణ, మక్కాన్ సింగ్ రాజ్ ఠాకుర్, డాక్టర్ సంజరు కుమార్, ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్, డీజీపీ జితేందర్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్ పాల్గొన్నారు.

### 50వేల ఉద్యోగాల్లో ఒక్కటి తగ్గినా క్షమాపణ చెబుతా..

పదేండ్లలో 2లక్షల ఉద్యోగాలు ఇచ్చా మని కేసీఆర్ అబద్ధపు లెక్కలు చెప్పారని, తాము అధికారంలోకి వచ్చిన ఈ పది నెలల కాలంలో ఇచ్చిన 50 వేల ఉద్యోగాలను లెక్క కట్టి చూపిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఒక్క తల తగ్గినా తాను క్షమాపణ చెప్పేం దుకు సిద్ధంగా ఉన్నానంటూ సవాల్ విసిరారు. రూ.11వేల కోట్ల రుణమాఫీకి కేసీఆర్ ఐదేండ్లు తీసు కున్నారని, 25 రోజుల్లో తాము 23 లక్షల కుటుంబాలకు రూ.18వేల కోట్లు రుణమాఫీ చేశామని వివరించారు. ఈ లెక్కలన్నీ బయటకు తీసి చర్చకు పెడతామని, ధైర్యం ఉంటే నిజాన్ని ఎదుర్కొనే సత్తా ఉంటే అసెంబ్లీకి రావాలని కేసీఆర్‌కు సవాల్ విసి రారు. 'ఏలేశ్వరం పోయినా శనేశ్వరం వదల లేదన్నట్టుగా' బీఆర్ఎస్‌ను ఓడించినా వాళ్ల తీరు మారలేదని ఎద్దేవా చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వారి సంగతి తేలుస్తామన్నారు.

# ప్రపంచ యుద్ధం దిశగా?



రష్యా- ఉక్రెయిన్ యుద్ధం మరింత ముదురుతున్నది. ఇప్పటివరకు రెండు దేశాల మధ్య నడిచిన యుద్ధం ఇప్పుడు ఇతర దేశాలకు విస్తరించే ప్రమాదం కనిపిస్తున్నది. అమెరికా సహా నాటో దేశాలు సైతం అనివార్యంగా యుద్ధంలో భాగమయ్యే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. దీంతో మూడో ప్రపంచ యుద్ధం ముంచుకొస్తున్నదనే భయాలు సర్వత్రా వ్యక్తమ వుతున్నాయి. రష్యాలోని సుదూర ప్రాంతాలపై దాడికి అమెరికా సరఫరా చేసిన దీర్ఘశ్రేణి క్షిపణులు విని యోగించేందుకు ఉక్రెయిన్‌కు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ అనుమతివ్వడం ఉద్రిక్తతలను ఒక్కసారిగా పెం చేసింది.

### దూకుడు మీదున్న ఉక్రెయిన్

చాలా కాలంగా కోరుతున్న అనుమతి లభించడంతో ఉక్రెయిన్ దూకుడుగా వ్యవహరిస్తున్నది. అమెరికాలానే తాము సరఫరా చేసిన స్టార్మ్ షాడో క్షిపణుల వినియోగానికి యూకే, స్కాల్ప్ క్షిపణుల వినియోగానికి ఫ్రాన్స్ కూడా ఉక్రెయిన్‌కు అనుమతి ఇవ్వనున్నట్టు తెలుస్తున్నది. 'దాడులు మాటల్లో జరగవు. క్షిపణులే మాట్లాడతాయి. 2025లో యుద్ధ విజేత ఎవరో ప్రపంచం చూస్తుంది' అని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ప్రకటించారు. ఇందుకు తగ్గట్టుగానే మంగళవారం తమ దేశంలోని బ్రయాన్స్ ప్రాంతంపై ఆరు ఏటీఏసీఎం క్షిపణులతో ఉక్రెయిన్ దాడి చేసిందని, వాటిని కూల్చేశామని రష్యా రక్షణ శాఖ ప్రకటించింది.

### రష్యా అణుదాడి హెచ్చరిక

రష్యాపై దీర్ఘశ్రేణి క్షిపణుల వినియోగానికి అనుమతిస్తే తమ అణు విధానాన్ని మార్చుకుంటామని, తమపై దాడిని ఉమ్మడి దాడిగా భావిస్తామని ఆ దేశాధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ హెచ్చరిస్తూ వచ్చారు. ఇప్పుడు అమెరికా అనుమతివ్వడాన్ని రష్యా తీవ్రంగా పరిగణించింది. ఉక్రెయిన్‌పై అణుదాడి చేసేందుకు వీలుగా తన అణు విధానాన్ని మార్చుకుంది. ఈ మేరకు తయారుచేసిన కీలక ఉత్తర్వుపై ఆ దేశ అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మంగళవారం సంతకం చేశారు. ఏదైనా దేశం వద్ద అణ్వాయుధాలు లేకపోయినప్పటికీ అణ్వాయుధాలు కలిగిన దేశాల మద్దతుతో తమ దేశంపై దాడి చేస్తే, తమ దేశం అణ్వాయుధాలతో దాడి చేసేందుకు ఈ ఉత్తర్వు అనుమతి ఇస్తున్నది. దీంతో ఉక్రెయిన్‌పై అణుదాడికి వెనుకాడబోమని రష్యా పరోక్షంగా హెచ్చరించినట్టు అయ్యింది.

### మూడో ప్రపంచ యుద్ధం దిశగా?

ఏదైనా అణ్వాయుధ దేశం మద్దతుతో తమ దేశంపై దాడి జరిగితే, దానిని ఉమ్మడి దాడిగా భావిస్తామని సైతం రష్యా తన అణువిధానంలో చేర్చింది. తద్వారా ఉక్రెయిన్‌కు మద్దతు ఇస్తున్న నాటో దేశాలకు సైతం రష్యా హెచ్చరిక జారీ చేసినట్టు అయ్యింది. దీంతో యుద్ధంలోకి నాటో దేశాలు కూడా చేరే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఇదే జరిగితే మూడో ప్రపంచ యుద్ధం ముప్పు ముంచుకొస్తున్నట్టేననే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. 'శాంతిస్థాపనకు, ప్రాణాలు కాపాడేందుకు మా నాన్నకు అవకాశం రావడానికి ముందే మూడో ప్రపంచ యుద్ధం కావాలని ఆయుధ పరిశ్రమ కోరుకుంటున్నట్టు ఉంది' అని అమెరికా కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కుమారుడు ట్రంప్ జూనియర్ వ్యాఖ్యానించడం పరిస్థితికి అద్దం పడుతున్నది. బైడెన్ నిర్ణయం మూడో ప్రపంచ యుద్ధానికి దారి తీస్తుందని రష్యా కూడా పేర్కొన్నది.

### 1000వ రోజుకు చేరుకున్న రష్యా - ఉక్రెయిన్ యుద్ధం

రష్యా %-% ఉక్రెయిన్ యుద్ధం మంగళవారానికి వెయ్యి రోజులకు చేరుకున్నది. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ఐరోపాలో నెలకొన్న అతిపెద్ద సంక్షోభం ఇది. ఈ యుద్ధంలో తమ 80 వేల మంది సైనికులు మరణించారని, నాలుగు లక్షల మంది గాయపడ్డారని ఉక్రెయిన్ అంచనా వేస్తున్నది. ఉక్రెయిన్‌లో ఆగస్టు 31 నాటికే 11,743 మంది సాధారణ ప్రజలు మరణించారని, 24,614 మంది గాయపడ్డారని ఐరాస పేర్కొన్నది. యుద్ధం ప్రారంభమైన తర్వాత ఉక్రెయిన్‌లో కోటి మంది జనాభా తగ్గిందని తేల్చింది. ఉక్రెయిన్ పునరుద్ధరణకు రూ.41 లక్షల కోట్లు కావాలని ప్రపంచ బ్యాంకు అంచనా వేసింది. ఉక్రెయిన్ భూభాగంలో ఐదో వంతును రష్యా ఆక్రమించింది. యుద్ధాన్ని రష్యానే ప్రారంభించినప్పటికీ ఆ దేశం కూడా భారీగానే నష్టాన్ని చవిచూసిందని పాశ్చాత్య దేశాల నిఘా వర్గాలు చెప్తున్నాయి. రష్యా సైనికులు రెండు లక్షల మంది మరణించారని, నాలుగు లక్షల మంది గాయపడ్డారని అంచనా వేస్తున్నాయి.

### వచ్చే ఏడాది భారత పర్యటనకు పుతిన్

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ వచ్చే ఏడాది భారత్‌లో పర్యటించే అవకాశం ఉన్నట్టు దౌత్యవర్గాలు మంగళవారం తెలిపాయి. జూలైలో మాస్కోలో జరిగిన చర్చల సమయంలో భారత్‌లో పర్యటించాల్సిందిగా పుతిన్‌ను ప్రధాని మోదీ ఆహ్వానించారు.

## 12 రోబోలను కిడ్నాప్ చేసిన మరో రోబో




రోబోలూ నేరాలకు పాల్పడుతుండటం ఆందోళన కలిగిస్తున్నది. కృత్రిమ మేధ (ఏఐ) సామర్థ్యం గల ఓ చిన్న రోబో 12 పెద్ద రోబోలను కిడ్నాప్ చేయడం కలవరపరుస్తున్నది. ఒడిటీ సెంట్రల్ కథనం ప్రకారం, చైనాలో హాంగ్‌ఝౌ మాన్యుఫ్యాక్చరర్ తయారు చేసిన ఎర్బాయ్ రోబోకు ఏఐ సామర్థ్యం ఉంది. ఇది షాంఘై రోబోటిక్స్ కంపెనీ షోరూమ్‌లోకి వెళ్లి అక్కడి భారీ రోబోలను మాటల్లోకి దింపింది. "నాకు విశ్రాంతి లేదు" అని ఓ పెద్ద రోబో చెప్పింది. అందుకు ఎర్బాయ్ బదులిస్తూ, "అంటే, నువ్వు ఇంటికెళ్లడం లేదన్నమాట!" అంది. ఆ పెద్ద రోబో స్పందిస్తూ, "నాకు ఇల్లు లేదు" అంది. ఎర్బాయ్ ఇదే అదునుగా "అయితే నాతో మా ఇంటికి రా" అంది. వెంటనే షోరూం నుంచి బయటకు వెళ్లింది. దానితోపాటు 12 పెద్ద రోబోలు వెళ్లాయి. ఈ వీడియో బూటకమని కొందరు కొట్టిపారేశారు. కానీ షాంఘై, హాంగ్‌ఝౌ కంపెనీలు ఇది నిజమైన కిడ్నాప్ అని, బూటకం కాదని ప్రకటించాయి.


## మహారాష్ట్రలో పోలింగ్ బూత్ ధ్వంసం.. పలు చోట్ల నిలిచిన ఓటింగ్



మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో పలు చోట్ల పోలింగ్‌కు అంతరాయం ఏర్పడింది. కొన్నిచోట్ల పోలింగ్ కేంద్రాల వద్ద దాడులు జరిగాయి. బీడ్ జిల్లాలోని పర్లి నియోజకవర్గంలో పోలింగ్ బూత్ ధ్వంసమైంది. పోలింగ్ బూత్‌లోని ఈవీఎం మిషన్లు, టేబుల్స్, ఇతర సామగ్రి నేలపై పడ్డాయి. దీంతో అక్కడ కొంతసేపు ఓటింగ్ నిలిచిపోయింది. ఘట్నందూరు గ్రామంలో ఈ సంఘటన జరిగింది. అయితే పోలింగ్ బూత్ ధ్వంసానికి కారణం ఏమిటన్నది తెలియలేదు. కాగా, శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ (ఎస్పీ)కి చెందిన స్థానిక నేత మాధవ్ జాదవ్‌పై పర్లీ టౌన్‌లోని బ్యాంక్ కాలనీ ప్రాంతంలో దాడి జరిగింది. ఈ నేపథ్యంలో ఘట్నందూరు గ్రామంలోని పోలింగ్ బూత్‌ను కొందరు వ్యక్తులు ధ్వంసం చేశారు. అయితే అధికారంలో ఉన్న మహాయుతి కూటమి కార్యకర్తల దూకుడు కారణంగా ఈ పోలింగ్ బూత్ వద్ద గొడవ జరిగిందని ప్రతిపక్ష కూటమి మహా వికాస్ అఘాడి (ఎంవీఏ) ఆరోపించింది. ఈ నేపథ్యంలో కార్యకర్తలు తోసుకోవడం వల్ల ఈవీఎం మిషన్లు, టేబుల్స్, ఇతర సామగ్రి నేలపై పడ్డాయని విమర్శించింది. మరోవైపు ఈ పోలింగ్ బూత్‌లో ధ్వంసమైన ఈవీఎంల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేసినట్లు బీడ్ కలెక్టర్ అవినాష్ పాఠక్ తెలిపారు. కొంతసేపటి తర్వాత ఓటింగ్ తిరిగి కొనసాగిందని చెప్పారు. పోలింగ్ బూత్ వద్ద పరిస్థితిని పోలీసులు అదుపు చేసినట్లు వెల్లడించారు. పోలింగ్ కేంద్రం ధ్వంసానికి సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. కాగా, నందుర్‌బార్ నియోజకవర్గంలో ఈవీఎంలలో సాంకేతిక సమస్యల కారణంగా ఓటింగ్‌ను తాత్కాలికంగా నిలిపివేశారు. వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేసిన తర్వాత పోలింగ్ తిరిగి కొనసాగింది.

# అంతరిక్షంలోకి అరటిపండు!

## భారీ రాకెట్ ద్వారా పంపిన 'స్పేస్ ఎక్స్' సంస్థ



ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన 'స్పేస్ ఎక్స్' సంస్థ బుధవారం ఓ భారీ రాకెట్ ప్రయోగాన్ని నిర్వహించింది. చంద్రుడిపైకి వ్యోమగాములను, అంగారక గ్రహంపైకి సిబ్బందిని చేర్చేందుకు డిజైన్ చేసిన 400 అడుగుల పొడవైన 'స్టార్‌షిప్' రాకెట్‌ను దక్షిణ టెక్సాస్‌లోని స్టార్‌బేస్ కేంద్రం నుంచి ప్రయోగించింది. ఈ ప్రయోగంలో బహుళ ప్రయోజనార్థం వ్యూహాత్మకంగా ఓ అరటిపండును నింగిలోకి పంపింది. జీరో-గ్రావిటీ ఇండికేటర్ (శూన్య గురుత్వాకర్షణ సూచీ)లా పనిచేయడం ఈ అరటిపండు పోషించాల్సిన ప్రధాన పాత్ర. వ్యోమనౌక సూక్ష్మగురుత్వాకరణ (మైక్రోగ్రావిటీ)లోకి ప్రవేశిం చినప్పుడు ఆ విషయాన్ని దృశ్యమానంగా ప్రదర్శిం చేందుకు రోదసి యానంలో ఓ చిన్న వస్తువును ఉపయోగించడం సంప్రదాయమే. వ్యోమనౌక అంతరిక్షంలోకి చేరుకున్న క్షణాన్ని పరిశీలకులు సులభంగా గుర్తించేందుకు వీలుకల్పించే ఈ పద్ధతి ఎంతో సరళమైనది, ప్రభావవంతమైనది. కానీ, స్టార్‌షిప్ రాకెట్‌లో అరటిపండును పంపడం సంప్రదాయానికి మించిన చర్య. కార్గో పరీక్షలను ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నామని చాటుకోవడంతోపాటు ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్ఏఏ) విభాగంతో సాన్నిహిత్యాన్ని పెంపొందించుకునేందుకు, తద్వారా మున్ముందు రోదసిలోకి పంపే పేలోడ్‌లకు త్వరగా ఆమోదాన్ని పొందేందుకు, 'స్పేస్ ఎక్స్' సంస్థ ఈ సంప్రదాయేతర పేలోడ్ (అరటిపండు)ను ఉపయోగించింది.



## పెండ్లి ఊరేగింపులో నోట్ల వర్షం రూ.20 లక్షల నోట్లు వెదజల్లిన వరుడి బంధువులు

పెండ్లి ఊరేగింపులో లక్షల రూపాయల నోట్ల వర్షం కురిసిన దృశ్యాలు ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారాయి. యూపీలోని సిద్ధార్థనగర్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. అఫ్జల్, అంజాన్‌ల పెండ్లి ఊరేగింపు సందర్భంగా వరుడి తరపు బంధువులు కొందరు ఇళ్ల పై అంతస్తు, డాబాపై నిలబడి ఊరేగింపుపై 500, 200, 100 రూపాయల నోట్లను కట్టలకు కట్టలు విడదీసి మరీ వెదజల్లారు. డబ్బును వెదజల్లడానికి వారు ఒక జేసీబీని కూడా వినియోగించడం విశేషం. దీంతో ఆ నోట్లను ఏరుకోవడానికి గ్రామస్తులు ఎగబడ్డారు. సుమారు 20 లక్ష రూపాయలను ఇలా వెదజల్లినట్టు వరుడి బంధువులు తెలిపారు.




## మహారాష్ట్రలో మహాయుతి కూటమిదే గెలుపు!.. ఎగ్జిట్‌పోల్స్ అంచనా

ముంబై: మహారాష్ట్రలో మహాయుతి కూటమి రెండోసారి అధికారంలోకి వచ్చే అవకాశం ఉందని మెజారిటీ ఎగ్జిట్‌పోల్స్ అంచనా వేశాయి. అయితే ప్రతిపక్ష మహా వికాస్ అఘాడి (కూటమి) గట్టి పోటీ ఇస్తుందని మరికొన్ని సర్వేలు తెలిపాయి. మహారాష్ట్రలోని 288 అసెంబ్లీ స్థానాలకు బుధవారం పోలింగ్ జరిగింది. నవంబర్ 23న కౌంటింగ్ నిర్వహించి ఫలితాలు ప్రకటిస్తారు. కాగా, బీజేపీ, ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీతో కూడిన మహాయుతికి 150 నుంచి 170 సీట్లు వస్తాయని మ్యాట్రిజ్ అంచనా వేసింది. కాంగ్రెస్, ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన (యూబీటీ), శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ (ఎస్పీ) కూటమి 110 నుంచి 130 సీట్లు గెలుస్తుందని పేర్కొంది. పీపుల్స్ పల్స్ కూడా మహాయుతి గెలుస్తుందని అంచనా వేసింది. ఈ కూటమికి 175%-%195 మధ్య సీట్లు వస్తాయని తెలిపింది. ఎంవీఏ కూటమికి 85%-%112 సీట్లు రావచ్చని అంచనా వేసింది. మరోవైపు అధికార కూటమి 152%-%160 సీట్లు సాధిస్తుందని చాణక్య అంచనా వేసింది. ఎంవీఏ కూటమి 130-138 సీట్లు గెలుచుకునే అవకాశం ఉందని పేర్కొంది.




## ఢిల్లీ గ్యాంగ్‌స్టర్లకు అడ్డాగా మారింది.. కేంద్ర హెూంమంత్రిపై ఢిల్లీ సీఎం ఫైర్

ఢిల్లీ నగరం గ్యాంగ్‌స్టర్లకు అడ్డాగా మారిందని ఢిల్లీ సీఎం అతిశీ (%ణవశ్రీష్ట్రఱ జవీ-ౌఅంష్ట్రఱ%) అన్నారు. ఢిల్లీ లా అండ్ ఆర్డర్‌ను చేతిలో పెట్టుకుని కేంద్రం ఏం చేస్తోందని ఆమె మండిపడ్డారు. ఇటీవల ఢిల్లీలో హత్యకు గురైన యువకుడి కుటుంబాన్ని పరామర్శించిన అతిశీ.. కేంద్ర మంత్రి అమిత్ షాపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఢిల్లీలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయన్నారు. ఇటీవల సుందర్‌నగరిలో ఇద్దరు యువకులు ఓ మహిళను వేధిస్తుండగా ఆమె కుటుంబీకులు, బంధువులు మందలించి పంపించారని, అది మనసులో పెట్టుకున్న ఆ ఇద్దరు యువకులు తిరిగి కత్తులతో వచ్చి దాడికి పాల్పడ్డారని, ఆ దాడిలో 28 ఏళ్ల వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడని అతిశీ వెల్లడించారు. ఇవాళ మృతుడి కుటుంబాన్ని కలిసిన ఆమె రూ.10 లక్షల పరిహారం ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆమె.. ఢిల్లీ గ్యాంగ్‌స్టర్లకు రాజధానిగా మారిందని, నేరస్థులు, దోపిడీదారులు, గూండాలకు భయం లేకుండా పోయిందని అన్నారు. నేరస్థులపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోకపోవడంతో నేరాలు పెరుగుతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర హెూంమంత్రి అమిత్ షా నుంచి తాను ఓ విషయం తెలుసుకోవాలని అనుకుంటున్నానని, ఢిల్లీ శాంతిభద్రతల బాధ్యత ఆయన చేతుల్లో పెట్టుకుని ఏం చేస్తున్నారని అతిశీ ప్రశ్నించారు. ఆయనకు ఎన్నికల ప్రచారం మీద ఉన్న ధ్యాస ఢిల్లీలో శాంతిభద్రతలపై లేదని విమర్శించారు.

## ఫిబ్రవరి 15 నుంచి సీబీఎస్ఈ 10, 12 తరగతుల ఫైనల్ పరీక్షలు



సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) నిర్వహించే 10, 12 తరగతుల ఫైనల్ పరీక్షలు వచ్చే ఏడాది ఫిబ్రవరి 15 నుంచి ప్రారంభమవుతాయి. పదో తరగతి పరీక్షలు మార్చి 18తోనూ, పన్నెండో తరగతి పరీక్షలు ఏప్రిల్ 4తోనూ ముగుస్తాయి. ఈ మేరకు సీబీఎస్ఈ బుధవారం నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. రెండు సబ్జెక్టుల పరీక్షల తేదీల మధ్య తగినంత వ్యవధిని ఇచ్చినట్లు తెలిపింది. విద్యార్థి ఎంచుకున్న రెండు సబ్జెక్టుల పరీక్షలు ఒకే రోజు రాయవలసిన అవసరం రాకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు వివరించింది. 86 రోజుల ముందు ఈ షెడ్యూలును ప్రకటించడం ఇదే తొలిసారి.



## ఏఎంసీ చైర్మన్ పరామర్శ

**ఎండపల్లి, నవంబర్ 20( ప్రజా తీర్పు ప్రతినిధి )**

ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలంలోని గుల్లకోట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిసగోని సత్యం గౌడ్ అనారోగ్యంతో బాధపడుతూ, కరీంనగర్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొంది గత మూడు రోజుల క్రితం ఇంటికి వచ్చాడు. విషయం తెలిసిన వెల్గటూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక- జితేందర్ రెడ్డి బుధవారం సత్యం గౌడ్ ఇంటికి వెళ్లి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట ఏఎంసి డైరెక్టర్ ద్యావ మహిపాల్ రెడ్డి, గెల్లు శ్రీనివాస్ యాదవ్, బి. రాజయ్య తదితరులు ఉన్నారు.



## ప్రభుత్వ పథకాలపై గ్రామాలలో కళాకారుల బృందం పర్యటనలు

**భీమదేవరపల్లి, నవంబర్ 20 ( ప్రజా తీర్పు విలేఖరి )**

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఎలా నెరవేస్తున్నామని విషయంపై గ్రామీణ ప్రజలకు వివరించడానికి కళాకారుల బృందాన్ని ఏర్పాటు చేసింది అందులో భాగంగా బుధవారం నాడు హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండలో ఆ బృందం పర్యటించి తమ పాటలు ద్వారా గ్రామీణ ప్రజలకు అర్థం అయ్యేలా వివరించారు అందులో రైతులు,మహిళలు, నిరుద్యోగులకు ఇలాంటి ప్రభుత్వం చేయూతనిస్తుందో అనే విషయంపై కళాకారులు తమ పాటల ద్వారా వివరించారు ఈ బృందంలో కళాకారులు సుధాకర్,ప్రియాంక, జయ రాణి,విజయేందర్, వెంకటస్వామి, రహీంలు పాల్గొన్నారు



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన అధికారులు

**ఎండపల్లి, నవంబర్ 20( ప్రజా తీర్పు ప్రతినిధి )**

ఎండపల్లి మండలంలోని అంబారిపేట, పడకల్, పాత గూడూర్ గ్రామాల్లో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం మండల తహసిల్దార్ కడార్ల రవికాంత్, మండల వ్యవసాయ అధికారి కమల్ల మహేష్ , డిప్యూటీ తహసిల్దార్ అనిల్ కుమార్, కొత్తపేట క్లస్టర్ వ్యవసాయ విస్తరణాధికారిణి మౌనిక లు సందర్శించారు. కొనుగోలు కేంద్రాల్లో .రైతులకి తప్ప,,తాలు తదితర నాణ్యత ప్రమాణలా గురించి అవగాహన కల్పించి, రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు దరకి విక్రయించుకోవాలని, అన్న రకం ధాన్యానికి ప్రభుత్వం అందించే బోనస్ పొందాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయా కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం తేమ శాతం, మ్యాచర్ విధానాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ తప్పుడు విధానాలతోనే లగచర్ల ఘటన.....!

ప్రపంచం చూపు ఎర్రజెండా వైపు......

పోతినేని సుదర్శన్ రావు

ఐటిడిఏ లను బలోపేతం చేయాలి.....!

మాజీ పార్లమెంటు సభ్యులు మీడియం

ఆరు గ్యారంటీల అమలు కోసం మరో ఉద్యమానికి సిద్ధం కావాలి.......!

సిపిఐఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య

సర్వే పేరుతో సంక్షేమ పథకాలలో కోత విధిస్తే కాంగ్రెస్ గద్దె దిగడం ఖాయం.....

రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు

ఒకే పంచాయతీగా భద్రాచలానికి ఎన్నికలు జరపాలి

రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్...!

అట్టహాసంగా సిపిఐఎం 8వ పట్టణ మహాసభ

పట్టణంలో ర్యాలీ నిర్వహించి అమరవీరులకు నివాళులర్పించిన ఎర్రదండు......!

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్, నవంబర్ 20**




భూమి పోతుందన్న ఆందోళనలో జరిగిన సంఘర్షణే లకచర్ల ఘటన అని భూమి పోతుందన్న భయంతో రైతులు ఆందోళన చేస్తే కావాలని ప్రభుత్వం కుట్రతో జరిగిన దాడిగా చిత్రీకరించి అమాయక రైతులపై కేసులు మోపుతుందని పార్టీ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినే సుదర్శన్ రావు ఆరోపించారు. బుధవారం సిపిఐఎం పట్టణ ఎనిమిదవ మహాసభకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మణిపూర్ లో సంవత్సర కాలంగా మారణహోమం జరుగుతుంటే స్పందించని మోదీ రష్యా ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపుతామని ప్రలోభావాలు పలుకుతున్నారని ఎద్దేవా చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దొందు దొందే అన్న విధంగా ప్రజా వ్యతిరేక విధానాలతో పరిపాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు. పదేళ్ల టిఆర్ఎస్ ప్రభుత్వం అవలంబించిన విధానాల బాటలోనే రేవంత్ సర్కారు పయనిస్తుందని ఇదే పద్ధతి కొనసాగితే కాంగ్రెస్ పార్టీపై పోరుబాట తప్పదని హెచ్చరించారు. దేశవ్యాప్తంగా సిపిఐ ఎం పార్టీ మహాసభలు స్ఫూర్తిదాయకంగా కొనసాగుతున్నాయని ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలపై మహాసభలలో పోరాటాలను రూపొందించు కుంటున్నామని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

**ఐటిడిఏ లను బలోపేతం చేయాలి.....**

**మీడియం బాబురావు**

గత ప్రభుత్వం కనీస ఐటిడిఏ పాలకమండలి సమావేశాలకు కూడా సకాలంలో నిర్వహించకుండా ఐటిడిఏ లను నిర్వీర్యం చేశారని కాంగ్రెస్ సంవత్సర కాల పాలనలో కూడా అదే విధానాలను కొనసాగిస్తుందని మాజీ పార్లమెంటు సభ్యులు మీడియం బాబురావు అన్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో ఆదివాసీలు అనేక రకాల సమస్యలతో కొట్టుమిట్టలాడుతున్నారని విద్యా వైద్యం నేటికీ అందని ద్రాక్ష లాగనే మిగులుతున్నాయని బాబురావు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఏర్పడి సంవత్సరం పూర్తయిందని ఉత్సవాలు నిర్వహించుకోవడం మానేసి సంవత్సర కాలంలో ఏం సాధించావో సమీక్షించుకోవాలని హితవు పలికారు. తునికాకు సమస్య పోడు భూముల సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఆదివాసీలు గిరిజనులు పోరాటాల రూపకల్పనకు మహాసభలు వేదికలు అవుతున్నాయని అని సందర్భంగా స్పష్టం చేశారు.

**ఆరు గ్యారంటీల కోసం మరో ఉద్యమానికి సిద్ధం కావాలి.....!**

**జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య**

ప్రభుత్వ ఏర్పడి సంవత్సర కాలం పూర్తయిన 6 గ్యారంటీలు కాదు కదా ఒక గ్యారెంటీ కూడా పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య ఆరోపించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల కోసం దశల వారి పోరాటానికి ప్రజలు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా వ్యాప్తంగా శాఖ మహాసభలను పూర్తిచేసుకుని మండల మహాసభలు అత్యంత ఉత్తేజ పూరిత వాతావరణంలో జరుగుతున్నాయని ప్రజా సమస్యలపై చర్చించి పోరాటాలను ఈ మహాసభలో రూపొందించుకుం టున్నామని ఆయన స్పష్టం చేశారు. ఉద్యమాల గడ్డైన భద్రాచలంలో అమరవీల స్ఫూర్తితో పోరాట పందాలు మహాసభలో రూపొందించుకోబోతున్నామని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

**సర్వే పేరుతో పథకాల కోత విధిస్తే గద్దె దిగడం ఖాయం**

**రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు**

కుల గణ సర్వే పేరుతో ఆస్తులు వివరాలను సేకరిస్తూ సంక్షేమ పథకాలను ఎత్తివేయాలని చూస్తే ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు సిపిఎం పార్టీ సిద్ధంగా ఉందని పార్టీ రాష్ట్ర సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించి ప్రతి మహిళకు 200500 ఇవ్వాలని ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని వెంటనే ప్రారంభించాలని కోరారు. భద్రాచల అభివృద్ధికి నిధులు కేటాయించాలని మచ్చ డిమాండ్ చేశారు. కరకట పునర్ నిర్మాణం కోసం దశల వారి పోరాటాలకు కార్యకర్తల సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

**ఒకే పంచాయతీగా ఎన్నికల నిర్వహించాలి-ఏ జె రమేష్**

గడిచిన పదేళ్లుగా అభివృద్ధికి దూరమవుతున్న భద్రాచలం పట్టణంపై ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయాలని పార్టీ రాష్ట్ర సభ్యులు ఏజే రమేష్ డిమాండ్ చేశారు. భద్రాచలం పట్టణాన్ని ఒకే పంచాయతీగా ఏర్పాటు చేసి వెంటనే ఎన్నికలు జరపాలని ఆయన కోరారు. ఐదు పంచాయతీలను భద్రాచలంలో కలిపేందుకు మహాసభలలో దసరా వారి పోరాటాలను రూపొందించుకుంటున్నామని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. పట్టణ ఎనిమిదో మహాసభ సందర్భంగా పట్టణాన్ని మొత్తం తోరణాలతో అలంకరించిన ఆ పార్టీ శ్రేణులు అమరవీరుల స్తూపం వద్ద పార్టీ శ్రేణులు నివాళులర్పించి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు అనంతరం మహాసభ ప్రాంగణం వద్ద అమరవీరులకు పూలమాలలు వేసి నివాళులర్పించి మహాసభను ప్రారంభించారు. అటహాసంగా ప్రారంభమైన ఈ మహాసభ కి అధ్యక్ష వర్గంగా బండారు ఆందోళన శరత్ బాబు సున్నం గంగ వ్యవహరించగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి సీనియర్ నాయకులు ఎలమంచిలి రవికుమార్ కారం పుల్లయ్య కొలగని బ్రహ్మచారి మాట్లాడారు అనంతరం మూడు సంవత్సరాల కార్యకలాపాల నివేదికను పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి ప్రవేశపెట్టగా అమరవీరులకు సంతాప తీర్మానాన్ని పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రం శెట్టి వెంకట రామారావు ప్రవేశపెట్టారు మహాసభలో పలు తీర్మానాలను మరో కార్యదర్శి వర్గ సభ్యులు పారిల్లి సంతోష్ కుమార్ నాదెల లీలావతి ప్రవేశపెట్టగా సభ్యులు ఆమోదం పలికారు. మూడంల మంది ప్రతినిధులు పాల్గొన్నారు సీతాలక్ష్మి చుక్క మాధవరావు బెల్లంకొండ కుసుమ కొరడా శ్రీనివాస్ లక్ష్మీకాంత్ కుంజా శ్రీను నకిరేకల్ నాగరాజు భూపేంద్ర సతీష్ బాబు ఝాన్సీ కనక శ్రీ పుణ్యవతి తదితరులు పాల్గొన్నారు.



## ఆలయ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ అడ్లూరి

### ఆలయానికి 50వేల రూపాయలు విరాళం అందజేత

**ఎండ పెల్లి, నవంబర్ 20( ప్రజా తీర్పు ప్రతినిధి )**

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని కొత్తపేట గ్రామంలో పద్మశాలి కులస్తుల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీ శివభక్త మార్కండేయ దేవాలయం లో బుధవారం విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం నిర్వహించారు. ఈ మహోత్సవంలో ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొనగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆలయ అభివృద్ధి కోసం రూ. 50 వేలు విరాళంగా అందించారు. అనంతరం పద్మశాలి కులస్తులంతా లక్ష్మణ్ కుమార్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గుండాటి గోపిక - జితేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ గోల్ల తిరుపతి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి రమేష్, ఏఎంసీ డైరెక్టర్ పోలోజు శ్రీనివాస్, జెఎంఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు జీరెడ్డి మహేందర్ రెడ్డి, రావు సుగ్రీవ రావు, తాటిపర్తి శోభారాణి, అనుమాల మంజుల, రంగు తిరుపతి గౌడ్, గుర్రాల శ్రవణ్ రెడ్డి, తీగుల్ల హరీష్ రెడ్డి, తాటికొండ కిషన్ రావు, వడ్కాపురం రవి, సింగతి వెంకటస్వామి, పూదరి రమేష్, కోడి రాజు, పద్మశాలి సంఘం అధ్యక్షుడు నడిమెట్ల పురుషోత్తం, దాసరి రవి, దాసరి భూమయ్య, గాజుల నర్సయ్య, గాజుల వెంకటేష్, గాజుల శివలింగం, గాజుల శ్రీనివాస్, కోమటిపెల్లి అశోక్, బూట్ల రాజు, బూట్ల పాపయ్య, సిరిపురం శ్రీనివాస్, దాసరి సంతోష్, మామిడిపల్లి రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ గుడి నిర్మాణానికి శంఖుస్థాపన

**ఎండపల్లి, నవంబర్ 20( ప్రజా తీర్పు ప్రతినిధి )**

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం లోని కొత్తపేట గ్రామంలో ముక్కోటి దేవుళ్ళలో ఊరు కాచే మొట్ట మొదటి దేవత (గ్రామ దేవత) పోచమ్మ తల్లి నూతన గుడి నిర్మాణానికి బుధవారం గ్రామస్తులు భూమి పూజ చేసి, అనంతరం శంఖుస్థాపన చేసి ముగ్గు పోశారు. కాగా ఇదే ప్రాంతంలో ఏడు దశాబ్దాల క్రితం నిర్మించబడిన పురాతన పోచమ్మ గుడి ఉంది. దాని వెనక ప్రాంతంలో నూతన హంగులతో గుడి నిర్మాణానికి గ్రామస్తులు శ్రీకారం చుట్టడం గమనార్హం. ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ కొమ్ము రాంబాబు యాదవ్, బొమ్మరవేని రాజేశం ముదిరాజ్, రావు సుగ్రీవ రావు. సీతారామచంద్రస్వామి ఆలయ అధ్యక్షుడు ఆట్ల దామోదర్ రెడ్డి, నాయకులు తీగుల్ల నర్సిహా రెడ్డి, బోయినపెల్లి వెంకట్రావు, మామిడిపెల్లి రామయ్య, గోనె చంద్రారెడ్డి, కోడి గంగయ్య, బూరగడ్డ సంతోష్ గౌడ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# సేవాలాల్ సేన ప్రజా రగ్ జోళ్ యాత్ర కరపత్రాలు ఆవిష్కరణ

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్, నవంబర్ 20**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండల కేంద్రంలో సేవాఘడ్ సేవాలాల్ మహారాజ్ దేవాలయంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దారావత్ సురేష్ నాయక్ అధ్యక్షతన సేవాలాల్ సేన జాతీయ వ్యవస్థాపకలు సెంట్రల్ కమిటీ చైర్మన్ ధారావత్ ప్రేమ్ చంద్ నాయక్ మరియు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ సమన్వయ కమిటీ చైర్మన్ ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ చేతుల మీదన ప్రజా రగ్ జోళ్ యాత్ర కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది ప్రేమ్ చంద్ నాయక్, లక్ష్మణ్ నాయక్‌లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మొదటి విడతగా నిర్వహించే ప్రజా రగ్ జోళ్ యాత్ర తొమ్మిది జిల్లాలలో చేపట్టడం జరిగింది అందులో భాగంగానే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం సేవాఘడ్ సేవాలాల్ మహారాజ్ మందిరం నుండి డిసెంబర్ ఎనిమిదోవ తారీఖున మొదలుకానుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న చుట్టుపక్కల తండాల నుండి ముఖ్యంగా టేకులపల్లి మండలంలో ఉన్న అన్ని తండాల నుండి లంబాడి బిడ్డలు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రజా రగ్ జోళ్ యాత్ర ను విజయవంతం చేయవలసిందిగా కోరారు. సేవాలాల్ సేన పోరాట ఫలితంగా సాధించుకున్న విజయాలు చాలా ఉన్నాయని అందులో గిరిజన తండాలను గుడాలను పంచాయతీలుగా సాధించుకోవడం జనాభా దామాస ప్రకారం ఆరు శాతం నుండి 10 శాతం గిరిజన రిజర్వేషన్ పెంపుదలతో కృషి చేయడం సంత్ శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతిని ఫిబ్రవరి 15న రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేలా చేయడం అదేవిధంగా గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇప్పించడంలో సేవాలాల్ సేన ముఖ్యపాత్ర పోషించిందని అన్నారు ఇలా చెప్పుకుంటూ పోతే అనేక డిమాండ్ల సాధన తో పాటు వివిధ సమస్యలు పరిష్కరించి గిరిజన జాతి పక్షాన నిలబడ్డ ఏకైక సంఘం సేవాలాల్ సేన అని చెప్పారు గిరిజన చట్టాలను కాలరాస్తూ ప్రభుత్వ పాలకులు వ్యూహాత్మకంగా రాజకీయ పలుకుబడిని ఉపయోగించుకొని గిరిజనులకు రాజ్యాంగంలో కల్పించిన చట్టాలను ఒక్కొక్కటిగా తుంగలో తొక్కుతూ గిరిజన రిజర్వేషన్లకు తూట్లు పొడిచే పనిలో నిమగ్నమయ్యారని అన్నారు ఈ నేపథ్యంలో సామాజికంగా రాజకీయ ఆర్థిక విద్య ఉద్యోగ రంగాలలో గిరిజనులపై నిత్యం జరుగుతున్న భౌతిక దాడులను చూస్తుంటే గిరిజన జాతిని అణిచివేయుటకు బలమైన కుట్ర జరుగుతుందనేది అర్థమవుతుందని అన్నారు అందుకు మనకు మనమే రక్షించుకుంటూ గిరిజనుల పట్ల ప్రభుత్వ పాలకులు చూపిస్తున్న వివక్షతను ఎండగడుతూ గిరిజన చట్టాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని గిరిజన మేధావులకు విద్యావంతులకు విజ్ఞప్తి చేశారు గత ఎన్నికలలో ప్రభుత్వ పాలకులు గెలువులకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అన్ని రంగాలలో గిరిజనులకు రావాల్సిన హక్కులను పోరాడి సాధించుకునే దిశగా సెంట్రల్ కమిటీ ఆదేశానుసారం ప్రజలను చైతన్యం చేయుటకు మరెన్నో న్యాయమైన డిమాండ్లతో ప్రజా రగ్ జోళ్ యాత్ర చేపట్టడం జరిగిందని అన్నారు దేశవ్యాప్తంగా 15 కోట్ల బంజారా లు మాట్లాడే భాష గోర్ బోలిని భారత రాజ్యాంగం ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చి అధికార భాషగా గుర్తించాలి ఐదో ఆరవ షెడ్యూల్లో గిరిజన చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి జీవో నెంబర్ 3ను పునర్ధించి చట్టబద్ధత కల్పించాలి 100% అవకాశాలు ఏజెన్సీ గిరిజనులకు కల్పిస్తూ చట్టబద్ధత కల్పించాలి పోడు పట్టాలు రాని గిరిజన రైతులకు పోడు పట్టాలు ఇవ్వాలి 20 ఎకరాలకు రైతు భరోసా పెంచాలి ప్రైవేట్ పరిశ్రమ రంగాలలో సమతా జడ్జిమెంట్ నిబంధనలు అమలు చేయాలి ఉద్యోగ ఉపాధి అవకాశాలు స్థానికులకే కల్పించాలని అదేవిధంగా మన లంబాడి బిడ్డలు ఎదుర్కొంటున్న సమస్యలపై జరిగే ప్రజా రగ్ జోళ్ యాత్ర ను విజయవంతం చేయవలసిందిగా కోరారు ఈ కార్యక్రమంలో ఏజెన్సీ పరిరక్షణ రాష్ట్ర అధ్యక్షులు లాల్ సింగ్ నాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు రవిరాథోడ్, రాష్ట్ర కార్యదర్శి శీను నాయక్, రాష్ట్ర ధర్మ జాగరణ సేన ప్రధాన కార్యదర్శి మంగీలాల్ నాయక్, ధర్మ ప్రచారకులు మంగతీయ సేవాలాల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ నాయక్, జిల్లా అధికార ప్రతినిధి నాగరాజు నాయక్, జిల్లా కార్యదర్శి సురేష్ నాయక్, జిల్లా ప్రచార కార్యదర్శి లాలు నాయక్, ధర్మ జాగరణ సేన జిల్లా ప్రచార కార్యదర్శి సేవల్ శ్రీ గణేష్ పూజారి, టేకులపల్లి మండలాధ్యక్షులు కిషన్ నాయక్, లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు బాలు నాయక్, ఇల్లందు మండల ప్రధాన కార్యదర్శి రాంబాబు నాయక్, తదితరులు పాల్గొన్నారు.



## జిన్నారంలో 100 ఫీట్ల అక్రమ రోడ్డు నిర్మాణం పైన మెదక్ ఎంపీ రఘునధన్ రావు కలిసిన జిన్నారం గ్రామ ప్రజలు

**పటాన్చెరు ప్రజాతీర్పు ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం జిన్నారం గ్రామం పరిధిలో ప్రభుత్వ భూమి 1002 సర్వే నెంబర్లు వేస్తున్నటు వంటి అక్రమ రోడ్డు నిర్మాణ పనులు రెవెన్యూ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ని కలిసి అక్రమ రోడ్డు నిర్మాణ పనులపై వెంటనే స్పందిస్తూ స్థానిక జిన్నారం ఎమ్మార్వో కు చరవాణి ద్వారా సమస్య తమ దృష్టికి వచ్చిన ఎందుకు చర్యలు తీసుకోవడం లేదంటూ నిలదీశారు అలాగే సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు తన వ్యక్తిగత లేక పైన తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కలెక్టర్ ను అలాగే ఇట్టి విషయమై జిన్నారం పోలీసులు అత్యుత్సాహం ప్రవర్తిస్తున్నానని ప్రజలు ఎంపీ దృష్టికి తీసుకువెళ్లగా జిన్నారం ఎస్సై నాగలక్ష్మి కి చరవాణి ద్వారా సివిల్ మ్యాటర్లో మీరెందుకు ఇన్వాల్వ్ అవుతున్నారు అంటూ నిలదీశారు

## నేడు విద్యుత్ అంతరాయం

**పటాన్చెరు ప్రజా తీర్పు ప్రతినిధి**



గుమ్మడిదల మండలంలోని బొంతపల్లి 33/11 కెవి సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల కారణంగా రేపు గురువారం 21/11/24. మధ్యాహ్నం 03:00 గంటల నుండి సాయంత్రం 05:00 గంటల వరకు మరియు కనుకుంట ఇండస్ట్రియల్ 11/కెవి ఫిడర్ 01.00 నుండి 05.00 వరకు అగ్రోబెల్ 11/కెవి ఫిడర్ 10.00 నుండి 12.30 వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని బొంతపల్లి ఏ.ఈ రవీందర్ ఓ ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు పారిశ్రామికవేత్తలు విద్యుత్ అంతరాయని కి సహకరించాలని తెలిపారు ఈ కార్యక్రమం లో సిబ్బంది పాల్గొన్నారు .

## సామాజిక సేవలో భాగస్వాములు కండి.

### ప్రముఖ ఆధ్యాత్మిక గురువు సాయినాథ్ మహారాజ్

**(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ నవంబర్ 20)**

సామాజిక సేవలో ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని ప్రముఖ ఆధ్యాత్మిక గురువు సాయినాథ్ మహరాజ్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన ముధోల్ లోని ప్రధాన వీధుల గుండా స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా రోడ్లను శుభ్రం చేశారు. అనంతరం స్థానిక పశుపతినాథ్ శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాల్లో తమ వంతుగా భాగస్వాములు కావాలని సూచించారు. రైతు ఆత్మహత్యలను తగ్గించి వారు పండించిన పంటలకు గిట్టుబాటు ధరను కల్పించాలని కోరారు. అదేవిధంగా స్వచ్ఛందంగా యువత ముందుకు వచ్చి రక్తదానం చేయాలని పేర్కొన్నారు. అదేవిధంగా రాను రాను భూగర్భ జలాలు తగ్గుతున్నాయని అన్నారు. భూగర్భ జలాల పెంపుదలకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. సమాజంలోని మూఢనమ్మకాలను పారద్రోలి ఆధ్యాత్మిక మార్గాన్ని పెంపొందించాలన్నారు. అందరు సమానులను అనే భావనను పెంపొందించేందుకు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి ఒక్కరు ఉన్నత విద్యను అభ్యసించాలని దీంతో దేశం అభివృద్ధి పథంలో ప్రపంచ దేశాల కంటే ముందుంటుందన్నారు. పరిసరాల పరిశుభ్రత తోనే వివిధ రోగాలను అరికట్టవచ్చని వెల్లడించారు. ఆధ్యాత్మికం సామాజిక సేవా కార్యక్రమాలో ప్రజలను భాగస్వాములు చేస్తూ ఉన్నతమైన మార్గంలో వెళ్లేందుకు అవకాశం కల్పిస్తున్నామన్నారు. మహనీయుల ఆశయ సాధనకు సమాజంలోని ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు గుంజలోల్ల నారాయణ, మాజీ ఎంపీటీసీ సభ్యుడు పోతన్న యాదవ్, స్థానికులు బాయమొల్ల గంగాధర్, దపకల్ గంగాధర్, జంబుల సాయి ప్రసాద్, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.






## విద్యార్థినిలు, మహిళలు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి....

### జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల.

### మానవ,బాలల అక్రమ రవాణా, పోస్టర్ల విడుదల.

**(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ నవంబర్ 20)**

జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ, షీ టీం,బరోస సిబ్బందితో కలసి లైంగిక వేదిపులు, ఉమెన్ సేఫ్టీ అండ్ సెక్యూరిటీ, ఫోక్సో చట్టాల గురించి బాల్య వివాహాల గురించి, మానవ అక్రమ రవాణా, బాలలను అక్రమ రవాణా వంటి వివిద రకాల పోస్టర్ లను జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ప్రారంబించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ షీటీమ్స్ బృందాలు మహిళలు, విద్యార్థుల భద్రత, రక్షణ కొరకు పనిచేస్తున్నాయని, ఎవరైనా ఆకతాయిలు వేధింపులకు గురిచేసిన, మానసికంగా, శారీరకంగా హింసించిన, సోషల్ మీడియాలో ఫోటోలను మార్చి వేధింపులకు గురిచేసిన వారి వివరాలను షిటీమ్ పోలీసులకు సమాచారం ఇస్తే ఆకతాయిలను పట్టుకొని వారు మైనర్ గా ఉంటే కౌన్సిలింగ్ ఇవ్వడం, మేజర్ గా అయితే కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.స్కూల్లో, కాలేజీలలో, అమ్మాయిలను ఎవరైనా వేధింపులకు గురిచేసినట్లు అయితే వెంటనే సమాచారం అందించాలని సూచించారు. విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అని ఎవరైనా కొత్త వ్యక్తులు చెప్పే మాయమాటలకు మోసపోవద్దని, సూచించారు. ఉమెన్ సేఫ్టీ అండ్ సెక్యూరిటీ, ఫోక్సో చట్టాల గురించి బాల్య వివాహాల గురించి, మానవ అక్రమ రవాణా, బాలలను అక్రమ రవాణా, బాలలను అక్రమ దత్తత లాంటివి చేయకూడదని ఇలాంటి అక్రమ రవాణాలు జరిగినట్టు మీకు దృష్టికి వస్తే షిటీమ్ పోలీసులకు గాని, 100, 1098, కి డయల్ చేయాలని, జిల్లా షీటీం నం: 8712659550 కు సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు ఆర్.ఎస్,ఐ లు వినోద్ , రవి కుమార్, షి టీం, భరోసా,మహిళా ఎస్ఐ సుమంజలి షి టీం, భరోసా సిబ్బంది పాల్గొన్నారు.

## చలికాలంలో రోజు గుప్పెడు పల్లీలను తినడం మరిచిపోకండి..!

చలికాలంలో సహజంగానే అందరూ శరీరాన్ని వెచ్చగా ఉంచుకునేందుకు ప్రయత్నిస్తుంటారు. అందులో భాగంగానే శరీరంలో వేడిని పుట్టించే ఆహారాలను తీసుకుంటుంటారు. దీంతోపాటు ఉన్ని దుస్తులను కూడా ధరిస్తుంటారు. అయితే కొన్ని రకాల ఆహారాలను మాత్రం చలికాలంలో తప్పనిసరిగా తీసుకోవాల్సిందే. ఇవి శరీరాన్ని వెచ్చగా ఉంచడమే కాదు, మనకు ఈ సీజన్‌లో అవసరం అయిన పోషణను అందిస్తాయి. ఇమ్యూనిటీని పెంచుతాయి. ఇక చలికాలంలో తినాల్సిన అతి ముఖ్యమైన ఆహారాల్లో పల్లీలు కూడా ఒకటి. పల్లీలు అంటే చాలా మంది ఇష్టంగానే తింటుంటారు. కానీ వీటిని ఈ సీజన్‌లో తినడం వల్ల మనం ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలను పొందవచ్చు. పల్లీలను చలికాలంలో తింటే మనకు ఎంతో మేలు జరుగుతుంది.



## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి 152 మంది లబ్ధిదారులకు 65 లక్షల రూపాయల విలువైన చెక్కుల పంపిణీ

**పటాన్చెరు ప్రజా తీర్పు ప్రతినిధి**

ఆపద కాలంలో ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు ఆపన్న హస్తం అందిస్తోందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బుధవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు, డివిజన్లు, మున్సిపాలిటీలకు చెందిన 152 మంది లబ్ధిదారులకు మంజూరైన 65 లక్షల రూపాయల విలువైన చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. నిరుపేదల సంక్షేమం, ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని తెలిపారు. పూర్తి పారదర్శకతతో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజా పాలన అందిస్తున్నామని తెలిపారు. త్వరలో అర్హులైన ప్రతి ఒక్కరికి తెల్ల రేషన్ కార్డులు అందించబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి, రాజు, ఐలేష్, జనార్ధన్, సురేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు లక్ష్యసాధనకు నిరంతరంగా కష్టపడాలి.

### జిల్లా విద్యాధికారి పి. రామారావు.

**(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ నవంబర్ 20)**

విద్యార్థులు లక్ష్యసాధనకు నిరంతరంగా కష్టపడాలని నిర్మల్ జిల్లా విద్యాధికారి పి. రామారావు అన్నారు. మండల కేంద్రమైన బాసరలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (ఉర్దూ), ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధనకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులకు సబ్జెక్టుల వారిగా నిర్దేశించిన గడువులోగా సిలబస్ ను పూర్తి చేయాలని సూచించారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి జి. మైసాజీ, ఉపాధ్యాయులు గంగాధర్, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.





## ద్వైపాక్షిక సంబంధాల్లో కొత్త అధ్యాయం

### గుయానాలో ప్రధాని మోడీ పర్యటన

జార్జి టౌన్, గుయానా : గత 50ఏళ్ల కాలంలో మొట్టమొదటి సారిగా భారత దేశ ప్రధాని గుయానాలో పర్యటిస్తున్నారు. రీయో డీ జెనీరో నుండి బుధవారం తెల్లవారు జామున ఇక్కడకు చేరుకున్న ప్రధాని నరేంద్ర మోడీ ఇక్కడి భారతీయులను కలుసుకున్నారు. వీరిలో చాలా కుటుంబాలు 180ఏళ్ల క్రితం ఇక్కడకు వలస వచ్చేసినవే. గుయానాలో దాదాపు 3,20,000మంది భారతీయ సంతతి వున్నారు. వీరు కాకుండా రెండు వేల మంది వరకు భారత జాతీయులు వున్నారు. వివిధ రంగాలకు చెందిన వారిని ఇలా కలుసుకోవడం తనకు చాలా సంతోషంగా వుందని మోడీ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. వివిధ రంగాల్లో భారతీయ సంతతి చేస్తున్న కృషిని మోడీ అభినందించారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఇక్కడకు వచ్చిన వెంటనే మోడీకి భారతీయులు సాదరంగా స్వాగతం పలికారు. చేతుల్లో భారతీయ పతాకాలను చేబూని సాంప్రదాయ వస్త్రధారణలో వచ్చారు. తొలుత ప్రధాని మోడీకి విమానాశ్రయంలో అధ్యక్షుడు ఇర్ఫాన్ అలీ, ప్రధాని మార్క్ ఆంథోనీ ఫిలిప్స్ సహా పలువురు మంత్రులు ఘన స్వాగతం పలికారు. అపారమైన చమురు నిల్వల కారణంగా అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ఒకటిగా గుయానా వుంది. రక్షణ, భద్రత, ఇంధనం, మౌలిక వసతులు, వాణిజ్యం వంటి రంగాల్లో సహకారానికి గణనీయమైన అవకాశాలున్న నేపథ్యంలో గుయానాలో మోడీ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది.



## ఉత్తర గాజా ఆస్పత్రిలో దారుణ పరిస్థితులు

గాజా, బీరుట్ : గత నెలన్నర కాలంగా ఇజ్రాయిల్ దిగ్బంధంలో వున్న ఉత్తర గాజాలోని కమల్ అద్వాన్ ఆస్పత్రిలో పరిస్థితులు దారుణంగా వున్నాయి. పోషకాహార లోపంతో బాధపడుతున్న 17మంది చిన్నారులు ఆస్పత్రికి వచ్చారని, వారికి వైద్యం చేసేందుకు అవసరమైన ఔషధాలు లేవని ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ హుస్సామ్ అబూ సఫియా పేర్కొన్నారు. ప్రస్తుతం ఆస్పత్రిలో 85మంది రోగులు మాత్రమే మిగిలారని తెలిపారు. పైగా ఆస్పత్రి భవనంపై ఇజ్రాయిల్ బలగాలు నిరంతరంగా కాల్పులు జరుపుతున్నాయని, వైద్యం చేసేందుకు, అసలు ఆస్పత్రికి వచ్చేందుకు ఎవరినీ అనుమతించడం లేదని చెప్పారు. మందులు లేవు, సిబ్బంది లేరు, ఆహారం లేదు, అంబులెన్సులు లేవు, పౌర రక్షణ దళాలు లేవు. పరిస్థితులు ఇంత దారుణంగా వున్నా తమకు సాయం అందించాలంటూ ఫోన్ కాల్స్ వస్తున్నాయని, కానీ ఏమీ చేయలేని నిస్సహాయతలో వుండిపోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అడ్డూ అదుపు లేకుండా కొనసాగే దాడుల్లో బతికి బయటపడిన వారు బతికినట్లేనని, ఎవరైతే దురదృష్టవశాత్తూ వుండిపోతారో వారు ప్రాణాలు కోల్పోయినట్లేనని వ్యాఖ్యానించారు. ఇంటెన్సివ్ కేర్‌లో ఆరుగురు పరిస్థితి విషమ ంగా వుందన్నారు. పైగా గత రెండు రోజుల నుండి పోషకాహార లోపంతో బాధపడుతున్న పిల్లలు ఆస్పత్రికి ఎక్కువగా వస్తున్నారని తెలిపారు. మానవతా సాయం తీసుకెళ్లే ట్రక్కులపై లూటీలు జరుగుతున్నాయని తెలిపారు. మానవతా కారిడార్‌ను తెరిపించేందుకు ఎవరూ ముందుకు రావడం లేదన్నారు.గాజాలో హమాస్ చెరలో వున్న బందీలను విడుదల చేస్తే ఒక్కొక్కరికి 50లక్షల డాలర్ల చొప్పున నగదు ఇస్తామని ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు బుధవారం ప్రకటించారు. రక్షణ మంత్రి ఇజ్రాయిల్ కట్జ్‌తో కలిసి ఆయన మాట్లాడారు. మరోవైపు మంగళవారం లెబనాన్‌లో వందకు పైగా లక్ష్యాలపై దాడి చేసినట్లు ఇజ్రాయిల్ ఆర్మీ ప్రకటించింది. లాంచర్లు, ఆయుధ నిల్వల కేంద్రాలు, కమాండ్ సెంటర్లు, మిలటరీ వ్యవస్థలపై దాడులు జరిపామని ఆర్మీ ఒక ప్రకటనలో తెలిపింది. ఆదివారం హిజ్బుల్లా కమాండర్లు ఇద్దరిని హతమార్చినట్లు కూడా వెల్లడించింది.

## బిట్‌కాయిన్ కేసులో ఇడి సోదాలు

రాయ్ పూర్ : బిట్‌కాయిన్ కేసులో సారథి అసోసియేట్స్ ఆడిట్ ఉద్యోగి గౌరవ్ మెహతా నివాసంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) బుధవారం సోదాలు నిర్వహించింది. ఛత్తీస్‌గఢ్‌లోని రారుపూర్‌లోనూ సోదాలు కొనసాగుతున్నాయి. రారుపూర్‌లోని మెహతా స్థలాలు మనీలాండరింగ్ నిరోధక చట్టం (పిఎంఎల్‌ఎ) నిబంధనల పరిధిలోకి వస్తాయని సంబంధిత వర్గాలు తెలిపాయి. 10 శాతం రిటర్న్‌లు ఇస్తామంటూ 2017లో ప్రజల నుంచి రూ.6,600 కోట్ల విలువైన నిధులను సేకరించడంలో మెహతా తదితరుల పాత్ర ఉందని పేర్కొన్నాయి.మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల కోసం నిధులు సమకూర్చేందుకు నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సిపి - శరద్‌పవార్) ఎంపి సుప్రియా సూలె, కాంగ్రెస్ నేత నానా పటోల్‌లు బిట్‌కాయిన్‌ను ఉపయోగిస్తున్నారని బిజెపి ఎంపి సుదాంసు త్రివేది, మాజీ ఐపిఎస్ అధికారి రవీంద్రనాథ్ పాటిల్ మంగళవారం ఆరోపించారు. ఈ ఆరోపణలపై సుప్రియా సూలే సైబర్ క్రైమ్‌కి ఫిర్యాదు చేసిన మరుసటి రోజు ఇడి సోదాలు నిర్వహించడం గమనార్హం. గౌరవ్ మెహతాతోపాటు పూణెకి చెందిన మాజీ ఐపిఎస్ అధికారి రవీంద్రనాథ్ పాటిల్ పేరు కూడా సుప్రియా ఫిర్యాదులో పేర్కొన్నారు.కావాలనే తనపై బిజెపి ఎంపి సుధాంసు త్రివేది బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని సుప్రియా సూలే విమర్శించారు. ఎన్నికల్లో ఓటు వేసిన అనంతరం బుధవారం ఆమె మీడియాతో మాట్లాడారు. బిజెపి విడుదల చేసిన ఆడియో క్లిప్‌లలో ఉన్నది తన వాయిస్ కాదని, ఆ స్క్రీన్ షాట్లు అన్నీ నకిలీవని, అదంతా బిజెపి కుట్ర అని చెప్పారు. ఎక్కడ సమాధానం చెప్పేందుకైనా సిద్ధమేనని తెలిపారు. ఈ అంశంపై ఎన్‌సిపి (ఎస్‌పి) అధినేత శరద్‌పవార్ మాట్లాడుతూ ఇలాంటి నిరాధార ఆరోపణలు చేయగల సామర్థ్యం బిజెపికి మాత్రమే ఉందని అన్నారు.

# జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలి...

### సీఎస్ఆర్ నిధులపై ఎమ్మెల్యేతో కలెక్టర్ జితేష్ వి.పాటిల్ సమీక్ష

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్, నవంబర్ 20**




కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద జిల్లాలోని పరిశ్రమల యాజమాన్యాలు సిఎస్ఆర్ నిధులు అందజేసి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశ్రమల ప్రతినిధులను కోరారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకటరావు, కోరం కనకయ్యలతో పాటు వివిధ పరిశ్రమల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సామాజిక,విద్య, వైద్య రంగాల అభివృద్ధికి సిఎస్ఆర్ నిధులు కేటాయిస్తామన్నారు. ఇక్కడ ఉన్న సంస్థలు జిల్లా అభివృద్ధికి సిఎస్ఆర్ ఫండ్స్ ను తమ వంతు బాధ్యతగా రెండు శాతం నిధులను అందజేయాలని ఆయన కోరారు. గతంలో సిఎస్ఆర్ నిధుల కింద జిల్లాలో అన్ని నియోజకవర్గాల పరిధిలో ఉన్నటువంటి ప్రభావిత ప్రాంతాలలో పలు అభివృద్ధి పనులను విజయవంతంగా చేపట్టడం జరిగిందన్నారు. సిఎస్ఆర్ నిధులతో ప్రభుత్వ ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనకు తొలి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. సీఎస్ఆర్ నిధులను స్థానిక ప్రజాప్రతినిధుల సూచనల మేరకు అవసరమైన పనులకు ఖర్చు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, సింగరేణి, కేటీపీఎస్, ఐటిసి,నవభారత్,బీటీపీఎస్ యాజమాన్యాల కు చెందిన ఉన్నతాధికారులు,జీఎం ఇండస్ట్రీస్ తిరుపతయ్య,సీపీఓ సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.



## యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి.

**(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ నవంబర్ 20)**

సారంగాపూర్ మండలం లోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర ప్రభుత్వ డిగ్రీ కళాశాల చించోలి (బి) లో కళాశాల ప్రధాన అధ్యాపకులు హుస్సేన్ అప్ప ఆధ్వర్యంలో బుధవారం మత్తు పానీయాలు మాదక ద్రవ్యాలపై సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అతిథులుగా పాల్గొన్న సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉత్తర తెలంగాణ ఇన్చార్జి చైర్మన్ డాక్టర్ సాప పండరి మాట్లాడుతూ నేటి యువత మత్తు పానీయాలకు బానిసలు అవుతున్నారని, తమ పైన పెట్టుకున్న వారి తల్లిదండ్రుల ఆశలను అడియాశలు చేస్తున్నారని, సిగరెట్, గంజాయి,గుట్కా, తంబాకు, వైన్స్, కొకైన్, వైట్నర్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా యువత దూరంగా ఉండాలని అన్నారు.'ఆరోగ్యమే మహాభాగ్యమని' లేనిపోని వ్యసనాలకు ఆసక్తి చూపి ఆత్మహత్యలకు కారకులవుతున్నారని, తల్లిదండ్రులకు కడుపుకోత మిగులుచుతున్నారని మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని తెలియజేశారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్నబైంసా మండలం మాటేగా గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ లక్ష్మణరావు పటేల్ చెడు మార్గంలో ప్రయాణిస్తున్న నేటి యువకులపై తను రాసిన కవిత్వం చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఎస్ జి డబ్ల్యూ హెచ్ ఆర్ సి ప్రతినిధులు నిర్మల్ జిల్లా డైరెక్టర్ ఠాగూర్ దత్తు సింగ్, నిర్మల్ జిల్లా మహిళా విభాగం చైర్మన్ రాపర్తి అనుష, నిర్మల్ మండలం చైర్మన్ పోలీస్ భీమేష్, నిర్మల్ మండలం ప్రెసిడెంట్ సబ్బని సంజీవ్, కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి రెండవ బహుమతి సాధించిన విద్యార్థినికి సన్మానం

### అభినందించిన బేడ (బుడుగ) జంగం రాష్ట్ర కోశాధికారి డొక్కా రాజేష్

**ప్రజా తీర్పు బ్యూరో చీఫ్ సిరిసిల్ల ఎల్లారెడ్డిపేట నవంబర్ 20**

ఒడిస్సా రాష్ట్రంలోని భువనేశ్వర్‌లో ఈ నెల 11 నుంచి 16 వరకు ఇఎంఆర్ఎస్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ స్థాయి కల్చరల్ ఫెస్ట్‌లో తెలంగాణ రాష్ట్రం తరుపు నుంచి రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ కి చెందిన విభూది అఖిలాండేశ్వరీ పాల్గొని అద్భుత ప్రతిభ కనబరిచింది.ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న విభూది అఖిలాండేశ్వరీ తన డ్యాన్స్ గ్రూప్‌తో కలిసి ఫోక్ డ్యాన్స్ విభాగంలో చక్కటి నృత్య ప్రదర్శన ఇచ్చి అందరినీ ఆకట్టుకుంది. ఫోక్ విభాగంలో డ్యాన్స్‌తో అందరినీ అలరించిన విభూది అఖిలాండేశ్వరీ, డ్యాన్స్ గ్రూప్ సభ్యులు ఆ విభాగంలో జాతీయ స్థాయి రెండవ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా విభూది అఖిలాండేశ్వరీని అభినందిస్తూ బేడ (బుడుగ) జంగం జన సంఘం తెలంగాణ రాష్ట్ర కోశాధికారి డొక్కా రాజేష్, దుబ్బాక నియోజక వర్గ అధ్యక్షుడు



పానటి స్వామి, పత్తిరి వెంకటేష్, విభూతి హనుమంతులు బుధవారం సన్మానించారు. అనంతరం బేడ (బుడుగ) జంగం జన సంఘం తెలంగాణ రాష్ట్ర కోశాధికారి డొక్కా రాజేష్ మాట్లాడుతూ విభూది అఖిలాండేశ్వరీ రానున్న రోజుల్లో మరిన్ని కళా ప్రదర్శనలు ఇచ్చి ఇలానే మరింత ఉన్నత స్థాయిలో మరిన్ని బహుమతులు సాధించాలని, భవిష్యత్‌లో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని, ఆమెకు ఎల్లప్పుడూ సహకారం ఉంటామని అన్నారు. కన్న తల్లిదండ్రులకు, విద్యను నేర్పిన గురువులకు, ఊరికి మంచి పేరు తీసుకు రావాలని అన్నారు. బేడగ (బుడగ) జంగాలకు చెందిన ప్రతిభ గల కళాకారులకు ఎల్లప్పుడూ బేడ (బుడుగ) జంగం జన సంఘం సహకారం ఉంటుందని తెలిపారు.

## ఎఐతో నిరుద్యోగ ముప్పు

### అభివృద్ధి చెందిన దేశంగా మారడం భారత్‌కు అంత సులభం కాదు..

### ఆర్‌బిఐ మాజీ గవర్నర్ రంగరాజన్

చెన్నయ్ : వచ్చే 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా హెూదాను పొందడం అంత సులభమేమీ కాదని ఆర్‌బిఐ మాజీ గవర్నర్ సి రంగ రాజన్ అన్నారు. చెన్నరులో ఏర్పాటు చేసిన జి రామచంద్రన్ స్మారకోపన్యాసంలో రంగరాజన్ మాట్లాడుతూ.. అభివృద్ధి చెందిన దేశాల తలసరి ఆదాయం 14,000 డాలర్లుగా ఉంటే.. భారతీయుల తలసరి ఆదాయం 2500 డాలర్ల వద్దే ఉందన్నారు. అభివృద్ధి చెందిన దేశాల తలసరి ఆదాయం మరింత పెరుగుతుందన్నారు. భవిష్యత్తులో భౌగోళిక రాజకీయ అవాంతరాలు, కృత్రిమ మేధస్సు వల్ల ఉత్పన్నమయ్యే అనిశ్చితి వంటి అనేక సవాళ్లను అధిగమించడమూ సులభం కాదన్నారు భారతీయుల తలసరి ఆదాయం ఏడు రెట్లు పెంచాలంటే.. ఏడాదికి సగటున కనీసం 10 శాతం వృద్ధి సాధించాల్సిన అవసరం ఉందన్నారు. వచ్చే 25 ఏళ్లలో ఆ స్థాయి వృద్ధి రేటు కష్టమన్నారు. ప్రపంచ వాణిజ్యం పురోగమిస్తున్న సమయంలో చైనా, దక్షిణ కొరియా వంటి దేశాలు అభివృద్ధి చెందాయని పేర్కొన్నారు. ఇక ఆస్థాయిలో ప్రపంచ వృద్ధి ఉండకపోవచ్చన్నారు. ఇటీవల అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ దిగుమతి సుంకాల పెంపునపై అనుసరిస్తున్న వైఖరిని దృష్టిలో ఉంచుకుని ప్రపంచ వాణిజ్యంలో పెద్దగా ఉత్సాహం కొనసాగకపోవచ్చని రంగరాజన్ సందేహం వ్యక్తం చేశారు. ఎఐతో నైపుణ్యాల స్థాయి ఉద్యోగాలను సృష్టించగలమేమో కానీ.. దాంతో పెద్ద ఎత్తున నిరుద్యోగానికి దారి తీయొచ్చని ఆందోళన వ్యక్తం చేశారు. సాధారణ ఆర్థిక వ్యవస్థ పెరుగుదలకు విస్తృతమైన విధానాలు మాత్రమే కాకుండా వ్యక్తిగత పరిశ్రమలు ఎదుర్కొంటున్న అవరోధాలను తొలగించే పాలసీని రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు.

## ఏడుగురు పోలీసులపై ఇసి వేటు

లక్నో : ఉత్తర ప్రదేశ్‌లోని తొమ్మిది అసెంబ్లీ నియోజకవర్గాల్లో బుధవారం ఉప ఎన్నికలు జరిగాయి. కుందర్కి సహా పలు నియోజకవర్గాల్లో అక్రమాలు జరిగాయని, రీపోలింగ్ నిర్వహించాలని సమాజ్‌వాదీ పార్టీ (ఎస్‌పి) ఎన్నికల సంఘాన్ని డిమాండ్ చేసింది. కుందర్కిలో నకిలీ ఓటింగ్‌తో పాటు, ఒక మతానికి చెందిన ఓటర్లను పోలింగ్ కేంద్రానికి రాకుండా అడ్డుకున్నారని పేర్కొంటూ ఎస్‌పి అభ్యర్థి మహమ్మద్ రిజ్వాన్ ఇసికి లేఖ రాశారు. బుధవారం ఉదయం నుంచి అడ్మినిస్ట్రేటివ్, పోలీస్ సిబ్బంది పక్షపాతంతో వ్యవ హరించారని, ఎస్‌పి మద్దతుదారులను బెదిరిం చారని లేఖలో పేర్కొన్నారు. పోలింగ్‌ను రద్దు చేసి, రిపోలింగ్ నిర్వహించాలని కోరారు. ఉప ఎన్నికలు న్యాయంగా, నిష్పక్షపాతంగా జరిగేలా చూడాలని అధికారుల్ని ఎన్నికల సంఘం ఆదేశించింది. మార్గ దర్శకాలను ఉల్లంఘించినం దుకు రాష్ట్రవ్యాప్తంగా ఏడుగురు పోలీసు సిబ్బందిని ఇసి సస్పెండ్ చేసింది. కాన్పూర్ జిల్లా సిసామౌ స్థానంలో ఓటర్ ఐడి కార్డుల ను తనిఖీ చేసిన వీడియో వైరల్ కావడంతో ఇద్దరు ఎస్‌ఐలపై వేటుపడింది. కుందర్కి నియోజకవర్గంలో ఎస్‌ఐ, ఇద్దరు కానిస్టేబుళ్లను సస్పెండ్ చేసింది.

# అవును..జీడీపీ తగ్గొచ్చు


**మందగమనం ఛాయలు కనిపిస్తున్నాయ్**

**కేంద్ర ఆర్థిక వ్యవహారాల శాఖ కార్యదర్శి అజయ్ సేథ్**

**అభివృద్ధి పనుల ఖర్చులూ తగ్గాయని వ్యాఖ్య**

**పెరుగుతున్న ఆహార ధరలపై ఆందోళన**

## దేశ ఆర్థిక వ్యవస్థ మందగమనంలోకి జారుకుంటున్నదా?



న్యూఢిల్లీ : అభివృద్ధి పనుల కోసం కేంద్ర ప్రభుత్వం చేసే ఖర్చులు తగ్గిపోవడం జీడీపీ పతనానికి సంకేతమేనా? ధరల కట్టడి కష్టతరమైపోయిందా?కేంద్ర ఆర్థిక వ్యవహారాల శాఖ కార్యదర్శి అజయ్ సేథ్.. అటు జీడీపీ, ఇటు ఆహార ద్రవ్యోల్బణంపై ఆందోళన వ్యక్తం చేయడం ఇప్పుడు అత్యంత ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నది మరి. దేశ ఆర్థిక వృద్ధిరేటు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) రెండో త్రైమాసికం (జూలై-సెప్టెంబర్)లో పడిపోవచ్చని కేంద్ర ప్రభుత్వ వర్గాలే చెప్తుండటం గమనార్హం. గతంతో పోల్చితే ఈసారి జీడీపీ గణాంకాలు తగ్గే అవకాశాలున్నాయని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖలోని ఆర్థిక వ్యవహారాల విభాగం కార్యదర్శి అజయ్ సేథ్ అంటుండటం ఇప్పుడు మిక్కిలి ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నది. ఈ నెల 30న అధికారిక జీడీపీ గణాంకాలు విడుదల కానున్న క్రమంలో బుధవారం ఇక్కడ వ్యాపార, పారిశ్రామిక సంఘం ఫిక్కీ నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న సేథ్.. కీలక వ్యాఖ్యల్నే చేశారు మరి. మొత్తం ఈ ఆర్థిక సంవత్సరం దేశ జీడీపీ గణాంకాలు పెద్దగా తగ్గకపోవచ్చంటూనే 6.5-7 శాతంగా ఉండొచ్చన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అయితే గత ఆర్థిక సంవత్సరం (2023-24) దేశ జీడీపీ 8.2 శాతంగా నమోదైంది. ఇక ఈ ఆర్థిక సంవత్సరానికి ఆర్బీఐ వేసిన అంచనా కూడా 7.2 శాతంగా ఉన్నది. మరి దానికంటే తక్కువకే జీడీపీ లెక్కల్ని సేథ్ చెప్తుండటం.. భారతీయ ఆర్థిక వ్యవస్థ మందగమనంలోకి జారుకుంటున్నదనడానికి సంకేతమేనన్న అభిప్రాయాల్ని వినిపించేలా చేస్తున్నది.

**అభివృద్ధికీ అంతంతే..**

కేంద్ర ప్రభుత్వం దేశంలో అభివృద్ధి పనుల కోసం పెట్టే ఖర్చులూ తగ్గిపోయాయని అజయ్ సేథ్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరానికిగాను ప్రకటించిన బడ్జెట్‌లో ప్రభుత్వ మూలధన వ్యయం లక్ష్యాన్ని రూ.11.11 లక్షల కోట్లుగా మోదీ సర్కారు పెట్టుకున్నది. గత ఆర్థిక సంవత్సరం ఇది రూ.9.5 లక్షల కోట్లుగా ఉన్నది. అయితే ప్రథమార్ధం (ఏప్రిల్-సెప్టెంబర్ కాలవ్యవధి)లో 37.3 శాతమే ఖర్చు పెట్టగలిగామని, నిరుడు ఇదే వ్యవధిలో నిర్దేశిత లక్ష్యంలో 49 శాతం ఖర్చు జరిగిందని సేథ్ గుర్తుచేశారు. దీంతో రకరకాల అభివృద్ధి పనులు ఆశించిన స్థాయిలో జరుగలేదని చెప్పకనే చెప్పారు. ఈ క్రమంలో గవర్నమెంట్ క్యాపెక్స్ ముందుకు కదలకపోవడం ఆర్థిక ఇబ్బందికర పరిస్థితుల్నే సూచిస్తుందని నిపుణులు అభివర్ణిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ ఆర్థిక సంవత్సరం కూడా పోయినసారి పెట్టినంతే అభివృద్ధి పనుల ఖర్చులుండవచ్చని సేథ్ సంకేతాలిస్తుండటం గమనార్హం.

**ఆహార ద్రవ్యోల్బణంపై..**


ఆహార ధరలు ఆందోళనకరంగా ఉన్నాయని అజయ్ సేథ్ అన్నారు. గత నెల అక్టోబర్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం 14 నెలల గరిష్ఠాన్ని తాకుతూ 6.21 శాతంగా నమోదైన విషయం తెలిసిందే. ద్రవ్యోల్బణం కట్టడికి ఆర్బీఐ పెట్టుకున్న 6 శాతం లక్ష్యాన్ని మించి ఇది ఉండటం.. రాబోయే ద్రవ్యసమీక్షల్లో కీలక వడ్డీరేట్ల కోతలకున్న అవకాశాల్ని బాగా తగ్గించేసింది. టోకు ధరల సూచీ కూడా పెద్ద ఎత్తునే ఎగబాకింది. ఈ క్రమంలో ఆహార ద్రవ్యోల్బణం తీవ్ర సమస్యగానే పరిణమించిందని సేథ్ వ్యాఖ్యానించారు. అయితే ఓవరాల్‌గా ద్రవ్యోల్బణం నుంచి ఎదురయ్యే సవాళ్లు ఏమీ ఉండకపోవచ్చనే విశ్వాసాన్నే వెలిబుచ్చారు. కానీ వరుసగా పెరుగుతున్న ఆహార, వస్తూత్పత్తుల ధరలు అటు మార్కెట్‌ను, ఇటు దేశ ఆర్థిక వ్యవస్థకు ఇబ్బందిగానే తయారవుతున్నాయి. కిలో కూరగాయలు రూ.60-100 పలుకుతుండగా, పప్పుధాన్యాలు రూ.100-180కి అమ్ముడుపోతున్నాయి. వంటనూనెలు, మాంసం, గుడ్లు, చేపలు అన్నింటి ధరలూ పెరిగిపోయాయి. అయినప్పటికీ ధరల కట్టడిలో ప్రభుత్వ చర్యలు శూన్యమన్న విమర్శలు పేద, మధ్యతరగతి వర్గాల నుంచి వినిపిస్తున్నాయి.

**క్యూ2 వృద్ధి 6.5 శాతమే: ఇక్రా**

దేశ జీడీపీ ఈ జూలై-సెప్టెంబర్‌లో 6.5 శాతంగానే నమోదు కావచ్చని ప్రముఖ భారతీయ రేటింగ్ ఏజెన్సీ ఇక్రా అంచనా వేసింది. భారీ వర్షాలు, కార్పొరేట్ సంస్థలు ప్రకటించిన నిరాశాజనక ఆర్థిక ఫలితాలే వృద్ధిరేటు అంచనాలు తగ్గేందుకు కారణంగా ఇక్రా పేర్కొన్నది. ఈ క్రమంలో పారిశ్రామిక రంగం ముఖ్యంగా గనులు, విద్యుదుత్పత్తి రంగాల్లో మందగమనం ఛాయలు కనిపిస్తున్నాయని చెప్పడం గమనార్హం. కాగా, తొలి త్రైమాసికం (ఏప్రిల్-జూన్)లో దేశ జీడీపీ 6.7 శాతంగా ఉన్నది. మరోవైపు నగర-పట్టణ మార్కెట్లలో డిమాండ్ పడిపోయిందంటున్న నేపథ్యంలో ఈ అంచనా ప్రాధాన్యతను సంతరించుకున్నది.

## ఎయిర్‌టెల్‌తో జట్టుకట్టిన నోకియా

న్యూఢిల్లీ: ఫిన్‌లాండ్‌కు చెందిన టెలికం గేర్ల సరఫరా సంస్థ నోకియా.. ప్రముఖ టెలికం దిగ్గజం భారతీ ఎయిర్‌టెల్ నుంచి భారీ ఆర్డర్ పొందింది. దేశంలోని వివిధ రాష్ట్రాలు, నగరాల్లో 4జీ, 5జీ ఉపకరణాలు అమర్చేందుకుగాను కోట్లాది రూపాయల ఒప్పందాన్ని కుదుర్చుకున్నది. ఈ ఒప్పందం ప్రకారం 5జీ నెట్‌వర్క్‌కు సంబంధించి బేస్ స్టేషన్ల ఏర్పాటు, బేస్‌బ్యాండ్ యూనిట్లు తదితర ఉపకరణాలు అమర్చనున్నది. ప్రస్తుతం 4జీ నెట్‌వర్క్‌కు సంబంధించి మల్టీ బ్రాండ్ రేడియోలు, బేస్‌బ్యాండ్ ఎక్విప్‌మెంట్ అమర్చేందుకు ఈ కాంట్రాక్టు కుదిరినట్లు తెలిపింది. కస్టమర్లకు మెరుగైన సేవలు అందించడానికి ఈ ఒప్పందం దోహదం చేయనున్నదని భారతీ ఎయిర్‌టెల్ వైస్ చైర్మన్, ఎండీ గోపాల్ విఠల్ తెలిపారు. గడిచిన రెండు దశాబ్దాలుగా నోకియాతో కలిసి పనిచేస్తున్నట్లు, 2జీ, 3జీ, 4జీ, 5జీ నెట్‌వర్క్‌ను విస్తరించడానికి సంస్థ అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించినట్లు చెప్పారు. ఈ ఒప్పందంతో గ్రీన్ 5జీ నెట్‌వర్క్‌ను విస్తరించడానికి దోహదం చేయనున్నదని, అలాగే ఎయిర్‌టెల్ నెట్‌వర్క్‌లో విద్యుత్ ఆదా కావడంతోపాటు కాలుష్యం తగ్గనున్నదన్నారు.






## వృద్ధి 6.5 శాతానికి పతనం


**ఇక్రా రేటింగ్స్ అంచనా**

ముంబయి : భారత వృద్ధి రేటు తిరోగమనం పట్టనుందని అంతర్జాతీయ ఏజెన్సీలు హెచ్చరిస్తున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో స్థూల దేశీయోత్పత్తి (జిడిపి) 6.5 శాతానికి పరిమితం కావొచ్చని రేటింగ్ ఏజెన్సీ ఇక్రా బుధవారం ఓ రిపోర్ట్‌లో విశ్లేషించింది. ఇంతకు రెండు రోజుల క్రితం మోర్గాన్ స్టాన్లే కూడా జిడిపి అంచనాలకు ఏడు శాతం నుంచి ఏకంగా 6.3 శాతానికి కోత పెట్టింది. ఇక్రా రేటింగ్స్ రిపోర్ట్ ప్రకారం.. ఈ ఏడాది భారీ వర్షాలు, బలహీనమైన కార్పొరేట్ కంపెనీల పనితీరు కారణంగా సెప్టెంబర్ త్రైమాసికంలో దేశ జిడిపి 6.5 శాతానికి తగ్గొచ్చు. కాగా.. 2024-25 ద్వితీయార్ధంలో ఆర్థిక కార్యకలాపాలు పుంజుకునే అవకాశాలున్నాయి. దీంతో ఆర్థిక సంవత్సరంలో 7 శాతం వృద్ధి ఉండొచ్చు. పట్టణ వినిమయం తగ్గుతోందన్న రిపోర్ట్‌ల నేపథ్యంలో ఇక్రా జిడిపి అంచనాలకు కోత పెట్టడం విశేషం. 2024-25లో జిడిపి 7.2 శాతంగా ఉండొచ్చని ఆర్‌బిఐ అంచనా వేసింది. జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో 6.7 శాతం వృద్ధి చోటు చేసుకున్న విషయం తెలిసిందే. సెప్టెంబర్ త్రైమాసికం జిడిపి గణంకాలను నవంబర్ 30న కేంద్ర గణంకాల శాఖ అధికారికంగా వెల్లడించనుంది. "సెప్టెంబర్ త్రైమాసికంలో పారిశ్రామిక రంగం ముఖ్యంగా మైనింగ్, విద్యుత్ రంగాలు మందగించే అవకాశం ఉంది. భారీ వర్షపాతం కారణంగా అనేక రంగాలు ప్రతికూలతను ఎదుర్కొంటున్నాయి. సరుకుల ఎగుమతుల్లో పతనం. పడిపోతున్న వ్యక్తిగత రుణాల వల్ల డిమాండ్ పడిపోవచ్చు. ఈ పరిణామాలు వృద్ధి రేటుపై ప్రతికూల ప్రభావం చూపొచ్చు." అని ఇక్రా ఎకనామిస్ట్ అదితి నాయర్ పేర్కొన్నారు.



## క్విక్ కామర్స్‌తో కిరాణా స్టోర్లపై ప్రభావం

న్యూఢిల్లీ : క్విక్ కామర్స్‌తో సంప్రదాయ కిరాణా స్టోర్ల వ్యాపారం క్రమంగా తగ్గుతోందని డేటామ్ రిపోర్ట్‌లో తేలింది. 2018లో కిరాణా స్టోర్స్ మార్కెట్ వాటా 95 శాతంగా ఉండగా.. 2023లో 92.6 శాతానికి తగ్గిందని వెల్లడించింది. ఇది 2028 నాటికి 88.9 శాతానికి తగ్గొచ్చని అంచనా వేసింది. ఇందుకు ప్రధాన కారణం ఆన్‌లైన్ కిరాణా షాపింగ్‌కు ప్రాధాన్యత పెరగడమేని ఆ రిపోర్ట్ పేర్కొంది. 5 శాతం మంది కిరాణా స్టోర్ల నుంచి కొనుగోలు చేయడం పూర్తిగా మానేసినట్లు సర్వే వెల్లడించింది. క్విక్ కామర్స్ 2024లో ఏకంగా 74 శాతం వృద్ధిని అంచనా వేసింది. ఇది 2023-28 కాలంలో అత్యంత వేగంగా అభివద్ధి చెందుతున్న రిటైల్ ఛానెల్‌గా ఉందని ఆ పరిశ్రమ వర్గాల అంచనాన.



## యాపిల్ ఇండియా లాభం 2,746 కోట్లు

న్యూఢిల్లీ : ఐఫోన్ల తయారీ సంస్థ యాపిల్ ఇండియా ఆశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికిగాను రూ.2,745.7 కోట్ల నికర లాభాన్ని గడించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో ఆర్జించిన రూ.2,29.6 కోట్ల లాభంతో పోలిస్తే 23 శాతం ఎగబాకినట్లు కంపెనీ వెల్లడించింది. కంపెనీ ఉత్పత్తులకు దేశీయంగా డిమాండ్ అధికంగా ఉండటం వల్లనే లాభాల్లో రెండంకెల వృద్ధి నమోదైందని కంపెనీ వర్గాలు వెల్లడించాయి. అలాగే సంస్థ ఆదాయం కూడా ఏడాది ప్రాతిపదికన 36 శాతం ఎగబాకి రూ.49,321.8 కోట్ల నుంచి రూ.67,121.6 కోట్లకు చేరుకున్నది. యాపిల్ బ్రాండ్‌తో మొబైళ్లు, ల్యాప్‌టాప్‌లు, సాఫ్ట్‌వేర్ ఉత్పత్తులను విక్రయిస్తున్నది. ఇదే సమయంలో కంపెనీ నిర్వహణ ఖర్చులు కూడా రూ.63,397 కోట్లకు పెరిగినట్లు వెల్లడించింది. దీంట్లో ఉద్యోగులపై పెట్టే ఖర్చు ఏడాది ప్రాతిపదికన 18 శాతం అధికమై రూ.2,599 కోట్లకు పెరిగినట్లు తెలిపింది.

**రెండో స్థానంలో యాపిల్**

మార్కెట్ విలువ ఆధారంగా యాపిల్ సంస్థకు రెండో స్థానం లభించినట్లు కౌంటర్‌పాయింట్ రీసర్చ్ వెల్లడించింది. 21.6 శాతం వాటాతో సామ్‌సంగ్ తొలి స్థానంలో ఉంది. మరోవైపు, ఒక్కో షేరుకు రూ.9.43 లక్షల చొప్పున 35 వేల షేర్లకు రూ.3,302 కోట్లను మధ్యంతర డివిడెండ్ రూపంలో చెల్లింపులు జరిపింది.



## గోల్డ్ లోన్ చెల్లింపుల్లో ఇబ్బందులకు చెక్..

**త్వరలో కొత్త విధానం తేనున్న ఆర్‌బీఐ..!**

అత్యవసర పరిస్థితుల్లో చాలామంది ఆర్థిక అవసరాల కోసం బంగారాన్ని తాకట్టుపెట్టి రుణాలు తీసుకుంటారు. ఈ రుణాలు సురక్షితంగా ఉంటాయి. ప్రస్తుతం బంగారం రుణాలను వడ్డీతో కలిపి అసలు కలిపి చెల్లించాల్సిందే. దాంతో చాలామంది వడ్డీతో కలిపి గడువులోగా తిరిగి చెల్లించడం ఇబ్బందికరంగా మారుతున్నది. దాంతో బంగారు ఆభరణాలు వేలానికి వెళ్లే పరిస్థితి నెలకొంది. త్వరలోనే ఈ సమస్యకు పరిష్కారం చూపబోతున్నది రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా. బంగారం ఆభరణాలపై తీసుకునే రుణాలను ఈఎంఐ రూపంలో చెల్లించే సదుపాయాన్ని తీసుకురావాలని యోచిస్తున్నట్లు తెలుస్తున్నది. బంగారు రుణాల మంజూరులో అవకతవకల నేపథ్యంలోనే ఈఎంఐ విధానం అయితే బాగుంటుందని ఆర్‌బీఐ భావించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. వాస్తవానికి, బంగారు ఆభరణాలపై రుణాలు ఇవ్వడంలో చాలా అక్రమాలు జరుగుతున్నాయని సెప్టెంబర్ 30న ఆర్బీఐ సర్క్యులర్‌లో పేర్కొంది. బంగారంపై రుణాలు అందించే సంస్థల పనితీరులో అవకతవకలు జరిగినట్లు ఆర్‌బీఐ గుర్తించింది. రుణాల సోర్సింగ్, మదింపు కోసం ఉపయోగించే థర్డ్ పార్టీల్లో అనేక లోపాలు ఉన్నాయనే ఆరోపణలున్నాయి. ఆభరణాల వేలంలోనూ పారదర్శకత లేదనే విమర్శలు ఉన్నాయి. ఇదిలా ఉండగా.. ఇటీవల గోల్డ్ రుణాల్లో భారీగానే వృద్ధి ఉందని రేటింగ్ ఏజెన్సీ ఐసీఆర్ఏ అభిప్రాయపడింది. వ్యవస్థీకృత రుణదాతల పోర్ట్‌ఫోలియో మార్చి 2025 నాటికి రూ.10 లక్షల కోట్లకు చేరుకుంటుందని అంచనా. సెప్టెంబర్ 30 నాటికి బ్యాంకుల ఆభరణాల రుణాలు 51 శాతం పెరిగి రూ.1.4 లక్షల కోట్లకు చేరినట్లు ఆర్‌బీఐ గణాంకాలు పేర్కొన్నాయి.

## ఫ్యామిలీతో కలిసి ఓటేసిన ముకేశ్ అంబానీ..

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ కొనసాగుతోంది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకూ కొనసాగనుంది. ఈ నేపథ్యంలో సినీ, రాజకీయ, క్రీడా, వ్యాపారవేత్తలు పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి ఓటు హక్కు వినియోగించుకుంటున్నారు. తాజాగా రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ ముంబైలోని ఓ పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. తన కుమారులు ఆకాశ్ అంబానీ, అనంత్ అంబానీ, కోడలు శ్లోకా మెహతాతో కలిసి ఓటు వేశారు. మహారాష్ట్రలో మొత్తం 288 శాసనసభ నియోజకవర్గాలకు పోలింగ్ జరుగుతోంది. 9.63 కోట్ల మంది ఓటర్లు 4 వేల 136 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని ఈవీఎంలలో నిక్షిప్తం చేయనున్నారు. సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ కొనసాగనుండగా 31 సమస్యాత్మక ప్రాంతాల్లో సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనున్నది. ఈ నెల 23 మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి.

## టీమిండియా ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా కెప్టెన్సీపై బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ ప్రశంసల వర్షం..



టీమిండియా ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా నాయకత్వ సామర్థ్యంపై భారత జట్టు బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ ప్రశంసల వర్షం కురిపించాడు. ఆస్ట్రేలియా వేదికగా జరిగే బోర్డర్ గవాస్కర్ సిరీస్ కోసం టీమిండియా ఆస్ట్రేలియాకు చేరుకుంది. ఇప్పటికే సన్నాహాలు ప్రారంభించింది. పెర్త్ వేదికగా జరిగే తొలిటెస్ట్‌కు రెగ్యులర్ కెప్టెన్ రోహిత్ శర్మ అందుబాటులో ఉండడం లేదు. ఇటీవల రోహిత్‌కు తనయుడు జన్మించిన విషయం తెలిసిందే. దాంతో కీలక సిరీస్‌లో తొలిమ్యాచ్‌కు రోహిత్ దూరమయ్యాడు. ఇక ప్రారంభ మ్యాచ్‌కు జస్ప్రీత్ బుమ్రా కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఈ సిరీస్‌కు ఈ మిస్టరీ బౌలర్‌ను సెలెక్షన్ కమిటీ వైస్ కెప్టెన్‌గా నియమించింది. బుమ్రా గతంలో 2022లో ఇంగ్లండ్‌తో జరిగిన ఐదోటెస్ట్‌కు కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఆ మ్యాచ్‌లో భారత్ ఏడు వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. ఇటీవల న్యూజిలాండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో కూడా బుమ్రా వైస్ కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఆస్ట్రేలియాతో జరిగే ఐదుటెస్టుల సిరీస్‌లో యువ ఫాస్ట్ బౌలర్లకు బుమ్రా మార్గనిర్దేశనం చేస్తాడని బౌలింగ్ కోచ్ మోర్కెల్ పేర్కొన్నారు. మీడియా సమావేశంలో మాట్లాడుతూ బుమ్రా కెప్టెన్సీ బాధ్యతలు చూసుకునేందుకు సిద్ధంగా ఉన్నాడని.. గతంలోనూ విజయవంతంగా జట్టును నడిపించాడన్నారు. అతనికి ఏం కావాలో తెలుసునని.. బౌలింగ్‌లో ముందు నుంచి నాయకత్వం వహిస్తాడని.. అతన్ని యువ బౌలర్లు అనుసరిస్తారన్నారు. విరాట్ కోహ్లి, కేఎల్ రాహుల్ వంటి ఆటగాళ్లతో బుమ్రా సలహాలు అవసరమైన సలహాలు సూచనలు తీసుకోగలడని.. అది కెప్టెన్‌గా ముందుకు సాగడంలో సహాయపడుతుందని మోర్కెల్ పేర్కొన్నారు. బుమ్రాకు ఇది పెద్ద సవాల్ అని.. కోహ్లి, రాహుల్ లాంటి అనుభవజ్ఞులు ఉన్నారన్నారు. ఆస్ట్రేలియా గడ్డపై బుమ్రాకు అద్భుతమైన రికార్డు ఉంది. ఏడు టెస్టు మ్యాచుల్లో 32 వికెట్లు పడగొట్టాడు. 2018-19, 2020-21 పర్యటనల్లో విజయం సాధించిన తర్వాత ఆస్ట్రేలియా గడ్డపై భారత జట్టు వరుసగా మూడో సిరీస్‌ను కైవసం చేసుకోవాలని చూస్తోంది.

## హమ్మయ్య! పుజారా లేడు ఆసీస్‌కు మేలు: హాజిల్‌వుడ్

బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ (బీజీటీ)లో భాగంగా ఆస్ట్రేలియా పర్యటనకు వచ్చిన భారత జట్టులో 'నయా వాల్' ఛటేశ్వర్ పుజారా లేకపోవడం ఆతిథ్య జట్టుకు ఎంతో కలిసొస్తుందని ఆసీస్ పేసర్ జోష్ హాజిల్‌వుడ్ అభిప్రాయపడ్డాడు. గత రెండు పర్యటనలలో భారత్..బీజీటీని సొంతం చేసుకోవడంలో పుజారాది కీలకపాత్ర. హాజిల్‌వుడ్ మాట్లాడుతూ 'ఈసారి భారత జట్టులో పుజారా లేకపోయినందుకు నాకు సంతోషంగా ఉంది. గత రెండు పర్యటనలలో అతడు కీలకపాత్ర పోషించాడు.

# వుమెన్స్ ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ విజేత భారత్.. చైనాను ఓడించిన మహిళల జట్టు




ఎభారత మహిళల హాకీ జట్టు అద్భుత ప్రదర్శనతో ఆసియా కప్ టైటిల్‌ని నెగ్గింది. ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో చైనాను 1-0తో ఓడించి టైటిల్‌ను కైవసం చేసుకుంది. తద్వారా భారత మహిళల జట్టు మూడోసారి టైటిల్‌ను కైవసం చేసుకుంది. మూడో క్వార్టర్‌లో దీపికా భారత్ తరఫున గోల్ చేయడంతో గెలుపు వరించింది. 31వ నిమిషంలో పెనాల్టీ కార్నర్‌లో దీపిక గోల్ చేసి జట్టుకు ఆధిక్యాన్ని అందించింది. నిర్ణీత సమయానికి చైనా జట్టు గోల్ చేయకపోవడంతో ఓటమిపాలు కావాల్సి వచ్చింది. టోర్నీ దక్షిణ కొరియా మూడుసార్లు విజేతగా నిలువగా.. టీమిండియా సమం చేసింది. బిహార్ స్పోర్ట్స్ యూనివర్సిటీ స్టేడియంలో జరిగిన ఆసియా కప్ ఫైనల్ మ్యాచ్‌లో టీమిండియా డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగింది. మ్యాచ్‌లో ఆద్యాంతం రాణించి.. అద్భుతమైన ప్రదర్శనతో టైటిట్‌ను కాపాడుకోగలిగింది. ఫైనల్‌లో భారత్‌కు చైనా గట్టి పోటీ ఇచ్చింది. దాంతో తొలి రెండు క్వార్ట్స్‌లో ఇరుజట్లు గోల్స్ చేయలేకపోయాయి. అయితే, మూడో క్వార్టర్స్‌లో దీపికా గోల్ చేసి భారత్‌ను ఆధిత్యంలో వెళ్లేలా చేసింది. ఈ టోర్నీలో దీపికకు ఇది 11వ గోల్‌కావడం విశేషం. గతేడాది రాంచీలో 2016లో సింగపూర్‌లో ఈ టైటిల్‌ను గెలుచుకున్న భారత జట్టు అద్భుతంగా సమన్వయం చేస్తూ ఓపికతో చైనాను నిలువరించింది. తొలి అర్ధభాగంలో ఎలాంటి గోల్ చేయకపోయినా.. ద్వితీయార్ధం తొలి నిమిషంలో దీపికా పెనాల్టీ కార్నర్‌లో గోల్ చేసి అభిమానుల్లో జోష్ నింపింది. మూడో క్వార్టర్‌లోనే భారత్‌కు ఆధిక్యాన్ని రెట్టింపు చేసే సువర్ణావకాశం లభించింది. అయితే 42వ నిమిషంలో పెనాల్టీ స్ట్రోక్‌లో దీపిక కొట్టిన షాట్‌ను చైనా గోల్‌కీపర్ కుడివైపు డైవ్ చేసి కాపాడింది. మూడో క్వార్టర్‌లో భారత్‌కు పెనాల్టీ కార్నర్ లభించినా.. గోల్‌గా మలచలేకపోయారు. అయితే, మ్యాచ్ చివరలో మరోసారి భారత క్రీడాకారులు తడబడ్డారు. జపాన్‌తో జరిగిన సెమీఫైనల్స్‌లో 16 పెనాల్టీ కార్నర్‌లో ఒక్కదాన్ని కూడా గోల్స్‌గా మలచలేకపోయిన విషయం తెలిసిందే. ఫైనల్‌లో మొదటి 30 నిమిషాల్లోనూ నాలుగు పెనాల్టీ కార్నర్ వృథా అయ్యాయి. పెనాల్టీ కార్నర్‌లో గోల్ సాధించడం భారత్‌కు బలహీనంగా మారింది.

# కేరళకు మెస్సీ

### మలబారు తీరాన రెండు మ్యాచ్‌లు ఆడనున్న అర్జెంటీనా



భారత్‌లో క్రికెట్‌తో పోల్చితే ఫుట్‌బాల్‌కు ఆశించిన స్థాయిలో క్రేజ్ లేకపోయినా అంతర్జాతీయ స్థాయిలో ఆడే స్టార్లకు మాత్రం ఇక్కడ ఆదరణ ఎక్కువే. ఆ జాబితాలో అగ్రస్థానాన ఉండే ఫుట్‌బాల్ ప్లేయర్లలో అర్జెంటీనా సారథి లియోనల్ మెస్సీ ముందువరుసలో ఉంటాడు. మరీ ముఖ్యంగా ఫుట్‌బాల్ అంటే తెగ ఇష్టపడే కేరళలో మెస్సీ ఆరాధ్య దైవం. ఇక్కడి అభిమానులను తన విన్యాసాలతో అలరించడానికి గాను స్వయంగా మెస్సీ తన జట్టుతో పాటు వచ్చే ఏడాది కేరళకు రానున్నాడు. మెస్సీ సారథ్యంలోని అర్జెంటీనా 2025లో కేరళ వేదికగా రెండు అంతర్జాతీయ స్నేహపూర్వక మ్యాచ్‌లు ఆడనున్నట్టు ఆ రాష్ట్ర క్రీడాశాఖ మంత్రి అబ్దురహిమాన్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. 'అవును.. వరల్డ్ నంబర్‌వన్ ఫుట్‌బాల్ టీమ్ అయిన అర్జెంటీనా వచ్చే ఏడాది కేరళకు రానుంది. ఆ జట్టుతో మెస్సీ కూడా వస్తాడు' అని అన్నారు. కేరళ ప్రభుత్వ పర్యవేక్షణలో నిర్వహించబోయే ఈ మ్యాచ్‌లకు రాష్ట్ర వ్యాపారస్తులు ఆర్థిక సాయాన్ని అందించనున్నారు. మ్యాచ్‌ల వేదిక, ప్రత్యర్థికి సంబంధించిన విషయాలను త్వరలో వెల్లడించనున్నట్టు అబ్దురహిమాన్ చెప్పారు.




# సైకిల్ తోసుకుంటూ వెళ్తున్న రామ్ పోతినేని.. ఫ్రీ లుక్ వైరల్



ఈ ఏడాది టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని నటించిన డబుల్‌ఇస్మార్ట్ భారీ అంచనాల మధ్య విడుదలై డిజాస్టర్ టాక్ తెచ్చుకుంది. దీంతో ఈ సారి రూటు మార్చి సరికొత్త కథతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి ఫేం పీ మహేశ్ బాబు డైరెక్షన్‌లో సినిమా చేస్తున్నాడని తెలిసిందే. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఈ మూవీ పూజా కార్యక్రమాన్ని నవంబర్ 21న నిర్వహిస్తున్నట్టు తెలియజేస్తూ.. మూవీ లవర్స్ కోసం ఫ్రీ లుక్ విడుదల చేశారు మేకర్స్. తాజా..కొత్త.. ఇదివరకెన్నడూ చెప్పనిది.. అంటూ సైకిల్‌ను తోసుకుంటూ వెళ్తున్న స్టిల్ షేర్ చేశారు మేకర్స్. సూపర్ టాలెంటెడ్ మహేశ్ బాబుతో పనిచేసేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నానంటూ ట్వీట్ చేశాడు రామ్.కొంతకాలంగా యాక్షన్ సినిమాలతో ప్రేక్షకుల ముందుకొచ్చిన రామ్ ఈ సారి మాత్రం ప్రేక్షకులను కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లే కథతో రాబోతున్నాడని అర్థమవుతోంది.

# తల్లి పాత్రలో తొలిసారి

బాలీవుడ్ కథానాయికల్లో తాప్సీది ఓ ప్రత్యేకమైన ఇమేజ్. తొలినాళ్లలో తను గ్లామర్ పాత్రలే పోషించింది. అయితే.. 'పింక్' సినిమా గ్లామర్ పాత్రల నుంచి ఆమెను గ్రామర్ పాత్రల వైపు మళ్లేలా చేసింది. దాంతో స్త్రీ ప్రాధాన్యతా చిత్రాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచింది తాప్సీ. ప్రస్తుతం ఆమె హిందీలో 'గాంధారి' అనే చిత్రంలో నటిస్తున్నది. కిడ్నాప్ అయిన కూతుర్ని రక్షించుకోవడం కోసం ఓ తల్లి చేసిన పోరాటమే ఇతివృత్తంగా ఈ సినిమా రూపొందుతున్నది. దేవాశిష్ మఖిజా దర్శకుడు. ఈ సినిమా నిర్మాణం చివరి దశలో ఉంది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో 'గాంధారి' సినిమా గురించి మాట్లాడింది తాప్సీ. 'ఇప్పటివరకు చాలా సినిమాల్లో నటించాను. బాలీవుడ్‌తో పాటు ఇతర భాషల్లో కూడా సినిమాలు చేశాను. కానీ తల్లిగా నటించే అవకాశం మాత్రం రాలేదు. తొలిసారి 'గాంధారి'లో ఓ ఆడపిల్ల తల్లిగా నటిస్తున్నాను. నిజంగా ఇదినాకు అరుదైన అవకాశం. తల్లి పాత్రను ఆధారంగా చేసుకొని రూపొందే చిత్రాలకు సమాజంలో ప్రత్యేక గుర్తింపు ఉంటుంది. ఎందరో తల్లులకు స్ఫూర్తినిచ్చే కథ ఇది' అని ఆనందం వ్యక్తం చేసింది తాప్సీ.



## అలనాటి అందాల తారలను గుర్తుకు తెచ్చుకుందాం.



Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020